ఉదయం ...

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
శుక్రవారం
24-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 52
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆంధ్ర పత్రిక దినపత్రిక
చందా రేటు
నిడివత్రిక — 0—18 పైసలు
(ఆదివారంనాడు వెలువడు పత్రికకూడా 18 పైసలే)

	వీజంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు —	రు. 62—80	70—00
ఆరు మాసములకు —	రు. 31—40	35—00
మూడు మాసములకు —	రు. 16—20	18—00
1 మాసమునకు —	రు. 5—40	—

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

రైల్వేసమ్మె: ప్రభుత్వవైఖరిలో మార్పురానిస్థితి

"చూడూ! నువ్వు నన్ను ఎంత అవమానించినా సరే రైళ్ళు సరిగా నడిచేంతవరకూ నేను, నాఫాసిలీ మీఇంట్లోంచి కదిలేది లేదు!"

న్యూఢిల్లీ, మే 23 : నేటికి 16 రోజులుగా కొనసాగుతున్న రైల్వేసమ్మెపట్ల ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు.

శనివార జరిగిన కేంద్రమంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో పరిష్కార సాధనకు కార్మికసంఘాల నాయకులు చేసిన ప్రతిపాదనలు సహా పరిస్థితిని సమీక్షించినట్లు తెలిసింది.

రైళ్ళ రాకపోకల పరిస్థితిని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మంత్రివర్గ ఉపసంఘానికి వివరించారు.

రైలుబండ్ల రాకపోకలు ఇప్పుడు సమ్మెకు పూర్వం స్థాయిలో కొనసాగుతున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

16 వ రోజు స్థితి

న్యూఢిల్లీ, మే 23 : భారత రైల్వేలలో సమ్మె ప్రారంభమై నిన్నటికి 15 రోజులు పూర్తి అయింది కాని దీనికి పరిష్కార సూచనలు కనిపించడంలేదు.

గౌరవప్రథమైన పరిష్కార సాధనకు కొందరు కేంద్రమంత్రులతో సమాలోచనలు జరిపిన ఏడుగురు కార్మిక సంఘాల నాయకులు రైల్వేకార్మికులు తమ పోరాటాన్ని కొనసాగించక ఉప్పదని, కేంద్ర సమన్వయ సంఘం కోర్కెలపత్రం ప్రాతిపదికగా సమాలోచనలకు కేంద్రం సిద్ధపడేట్టు చేయుక ఉప్పదనే నిర్ణయానికి తాము వచ్చినట్టు ప్రకటించారు.

వారితోపాటు రైల్వే సిబ్బంది కేంద్ర సమన్వయసంఘం కూడా ఒకప్రకటనచేస్తూ షరతులు లేకుండా సమాలోచనకు సంసిద్ధతను తాము వ్యక్తం చేసినా ప్రభుత్వంనుంచి సమాధానం రాలేదు కనుక సౌహార్దం కొనసాగించడం మినహా మరొక మార్గం లేదన్న నిర్ణయానికి తాము వచ్చినట్లు వివరించారు.

ఈ లోగా శ్రీ ఎస్. ఎ. డాంగే ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఒక ప్రకటన చేస్తూ, రైల్వే సిబ్బంది వేతనాల కోర్కెను పారిశ్రామిక వేతనాల వ్యవస్థీకరణ సంఘం పరిశీలనకు, బోనస్ కోర్కెను బోనస్ పరిశీలక సంఘం పరిశీలనకు పంపడం ద్వారా రైల్వే సమ్మెను పరిష్కరించవచ్చునని చూచిస్తూ ప్రధాన మంత్రికి లేఖ వ్రాశారు. దానితోపాటు ఇదివరకే ఆదేశించిన ఆరు కోర్కెలను సరిగా నిర్వహించి సమాదు చేసే బప్పందంస్తే సంతకం చేయాలని కూడా సూచించారు.

మొత్తంమీద సమ్మె విరమణ జరిగితేనే చర్చలు అన్న ప్రభుత్వ వాదనలో మార్పు రాలేదు.

ఉద్యోగి గైరుహాజరు నేరం కాదని తీర్పు

జల్పాయ్‌గురి, మే 23 : కొత్త జల్పాయ్‌గురి జంక్షన్‌వద్ద గం రైల్వే క్వార్టర్లనుంచి సమ్మె చేస్తున్న 15 మంది రైల్వే ఉద్యోగులను భారీ చేయించడానికి పోలీసులకు అధికారమిస్తూ ఉత్తర్వు జారీ చేయవలసిందిగా వచ్చిన దరఖాస్తును సబ్—జుడిషియల్ మెజిస్ట్రేటు శ్రీ ఎస్. ఎం. దత్తా నిన్న కొట్టివేశారు.

భారతీయ రైల్వే చట్టంలోని 138వ సెక్షన్ క్రింద ఈ ఉత్తర్వు జారీని కోరుతూ ఈశాన్య సరిహద్దు రైల్వే ప్రాంతీయ మేనేజర్ దరఖాస్తు పెట్టారు. దీనిపై మెజిస్ట్రేటు తీర్పు యిస్తూ పనికి గైరుహాజరయిన ఉద్యోగులు ఈ సెక్షన్ క్రింద ఎలాంటి నేరాన్ని చేయలేదన్నారు. ఒక వ్యక్తి విధి నిర్వహణకు గైరుహాజరయినంత మాత్రాన అట్టి వ్యక్తి నేరాన్ని ఆ వ్యక్తి చేసినట్టు కాదని మెజిస్ట్రేటు స్పష్టం చేశారు.

భారత్—ఫిన్లాండ్ సహకారం

హెల్సింకి, మే 23 : భారత, ఫిన్లాండ్‌ల మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం నిమిత్తం ఒక సంయుక్త సంఘాన్ని ఏర్పాటుచేయాలని జరత వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ, ఫిన్లాండ్ విదేశ వాణిజ్యశాఖామంత్రి జర్మాన్‌లను అంగీకరించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించ బడింది.

ఈసంఘం ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక శాస్త్రీయ రంగాల్లో ఉభయదేశాలమధ్య సహకారవికాసాలను పరిశీలించి తమ ప్రభుత్వాలకు తగు సిఫార్సులు చేస్తుంది.

ఫిన్లాండ్‌లో నాలుగురోజుల అధికార పర్యటన నిమిత్తం శ్రీ చటోపాధ్యాయ గత అదివారం ఇక్కడకు వచ్చారు.

శాంతియుత ప్రయోజనాలకే భారత్ అణుశక్తిపరీక్ష: భుట్టోకు శ్రీమతిగాంధి లేఖ

న్యూఢిల్లీ, మే 23 : గత శనివారం భారత్ జరిపిన అణుశక్తి పరీక్ష శాంతియుత ప్రయోజనాలకు ఉద్దేశించిందని మాత్రమేనని పునః స్పష్టంచేస్తూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పాకిస్తాన్ ప్రధాని జుల్. ఎ. భుట్టోకు ఒక వర్తమానం పంపినట్టు తెలుస్తున్నది. శ్రీమతి గాంధి తన లేఖను నిన్న ఇస్లామాబాద్‌కు పంపారు.

శ్రీమతి గాంధి తన లేఖలో భారత్ శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తి పరీక్ష జరిపిన సంఘటన పట్ల పాకిస్తాను వ్యక్తంచేసిన భయాందోళనలను గురించి ప్రస్తావించినట్టు తెలుస్తూంది. భారత్ అణ్వస్త్రాలను సమకూర్చుకుంటున్నట్టు, లేదా పాకిస్తానును బెదిరిస్తున్నట్టు, ఏమ్లా ఒప్పందానికి వ్యతిరేకమైనట్టు భుట్టో వ్యక్తపరచిన భయాందోళనలు ఆధార రహితమని శ్రీమతి గాంధి పాకిస్తాను ప్రధానికి స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

సమగ్ర ఒప్పందంక్రింద శాంతియుత ద్వైపాక్షిక సంప్రతింపులద్వారా పాకిస్తానులో లభ్యపడేదాలు పరిష్కరించు కోవాలన్న భారత వాగ్దానాన్ని శ్రీమతి గాంధి పునరుద్ఘాటించినట్లు తెలుస్తోంది.

సార్వభౌమ్య సమానత్వ సూత్రాల ప్రాతిపదికపై ఈ ప్రాంతం దేశాలమధ్య సహకార సంబంధాల అభివృద్ధిని భారత్ బలపరుస్తోందని ఆమె పునః స్పష్టీకరిస్తూ ఇతర దేశాలపై ఆధిపత్యం సంపాదించాలని భారత్ ఎంత మాత్రం వాంఛించడం లేదని ప్రకటించారు.

ఈ అణుశక్తి ప్రయోగం కేవలం శాంతియుత ప్రయోజనాలకు ఉద్దేశించినది మాత్రమేనని, శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం సంపాదించడానికి ఉద్దేశించినది మాత్రమేనని, అణుశక్తి పరీక్ష సందర్భంలో చేసిన ప్రకటనలో ఇచ్చిన హామీని శ్రీమతి గాంధి ఈ లేఖలో పునరుద్ఘాటించినట్లు తెలుస్తోంది.

—:o:—

కొత్త ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ వోబులరెడ్డి

న్యూఢిల్లీ, మే 23 : శ్రీ ఎస్. వోబులరెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులు కానున్నారని తెలుస్తున్నది. జూన్ 1 న వారు పదవీ స్వీకారం చేస్తారు.

శ్రీ వోబులరెడ్డి కడప జిల్లా పోరుమామిళ్లలో 1916 ఏప్రిల్ తొమ్మిదవ తేదీన జన్మించారు. న్యాయమూర్తి శ్రీ

(మిగతా 1వ కాలంలో)

రాజమండ్రిలో 131 మంది రైల్వే ఉద్యోగుల అరెస్టు

స్వకీయ విలేఖరి

రాజమండ్రి, మే 23: నిర్బంధ వ్యతిరేక దినం సందర్భంగా ఇక్కడ విక్రం హోటల్‌లో సమావేశమయిన 131 మంది రైల్వే ఉద్యోగులను పోలీసులు మొన్న రాత్రి అరెస్టు చేశారు. విధి నిర్వహణకు హాజరవుతామని అంగీకరించిన 75 మంది ఉద్యోగులను ఆ తరువాత విడుదల చేశారు. మిగిలిన వారిపై కేసులు పెడుతున్నారు.

రైల్వేసమ్మె ప్రారంభమయిన తరువాత ఇక్కడ 16 మంది ఉద్యోగులను అంతరంగిక భద్రత చట్టం క్రింద, 47 మందిని భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

అయిదుగురు ఉద్యోగులకు రెండుమాసాల కఠినశిక్షను విధించారు.

ఆంధ్ర ఎనాంజిలికల్ లూథరన్‌చర్చి మాజీ కార్యదర్శి శ్రీ జి. కృపాదానం సమ్మె విరమించవలసిందిగా రైల్వే ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

గుజరాత్ రాణి రైలు నడక

బొంబాయి, మే 23 : బొంబాయి-గుజరాత్‌లో 'రాణి'గా ప్రసిద్ధి చెందిన పురాతన రైలుబండి 15 రోజులతర్వాత నేటినుంచి నడవడం ప్రారంభించింది. తూర్పురైల్వేలో అతివేగంగా తక్కువ దూరం ప్రయాణంచేసే ఈ రైలును 'ఎగిరేరాణి' అని స్థానికులు పిలుస్తారు. బొంబాయి — సూరత్‌లమధ్యనున్న 263 కిలోమీటర్లదూరం 5 గం.50నిముషాలలో ప్రయాణం చేస్తుంది. బొంబాయి—పూనాల మధ్య ప్రయాణంచేసే దక్కన్‌రాణి (స్ట్రీమ్) కిందటివారంనుంచే నడుస్తున్నది.

ఉష్ణోగ్రత

విజయవాడ మే 23 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 100.8 డిగ్రీలు, (ఫారన్‌హీట్),

భారత్‌కు కెనడా అణుఉత్పత్తి పరికరాల సరఫరా రద్దు

అట్టావా, మే23 :భారతకు అణుఉత్పత్తి పరికరాలు, పదార్థాం రవాణాను కెనడా ప్రభుత్వం నిలుపుదల చేస్తున్నట్టు కెనడా విదేశాంగ మంత్రి మిచెల్‌షార్ప్ వేలోక్నారు.

ఉభయదేశాల మధ్య భవిష్యత్ సంబంధాలను కూడా ప్రభుత్వం సమీక్షిస్తున్నదని, ఇతర పారిశ్రామిక వస్తువుల రవాణా కూడా ఆపివేయ వచ్చునని శ్రీ షార్ప్ తెలియజేశారు.

అయితే భారత్‌కు ఆహార, వ్యవసాయవస్తువుల సహాయానికి అవాంతరం పుండదని ఆయన అన్నారు.

పాక్ అధికారి ప్రకటన

జ్యరాజ్యమితి, మే 23 : భారత్ జరిపిన అణుశక్తి ప్రయోగం దృష్ట్యా వ్యస్త్రేతర దేశాల భద్రత పరిస్థితి గురించి భద్రతా మండలి పునః పరిశీలన జరపాలని తమ ప్రభుత్వం [illegible] అమెరికాలో పాకిస్తాను రాయబారి శ్రీ ఇక్బాల్ ఎ. అఖుండ్ నిన్న అన్నారు.

ఈ పరిస్థితిలో భద్రతామండలి ముఖ్యంగా దని అయిదు శాశ్వత సభ్యదేశాలు, అణ్వస్త్రాలు లేని రాజ్యాలకు ఇచ్చిన హామీలను గురించి పునః పరిశీలన జరపాలని ఆయన అన్నారు.

అమెరికన్ మంత్రి ప్రకటన

టోక్యో, మే 23 : భారత అణుశక్తి ప్రయోగాన్ని గురించి తమ ప్రభుత్వం "వేచి చూసే" విధానాన్ని అవలంబిస్తున్నట్టు అమెరికా వైజ్ఞానికపరిశోధన శాఖామంత్రి బాబు మిక్లస్ చెప్పారు.

పరిణామాలు ఏవిధంగా సంభవిస్తాయో అమెరికా గమనించగలదని ఆయన అన్నారు.

కేవలం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే ఈ ప్రయోగం జరిగినట్టు భారత్ చెబుతోందని, ఇది నిజమేనా? కాదా? అన్నది అమెరికా గమనించగలదని ఆయన చెప్పారు. భారత అణుశక్తి సామర్థ్యాన్నిగురించి అమెరికాకు బాగా తెలుసునని కూడా ఆయన చెప్పారు.

అమెరికన్ దేశాధికారి థామస్ కూమిత్ మాట్లాడుతూ, అణ్వస్త్రవ్యాప్తిని నిరోధించడం అమెరికా విధానమని, ఇది భారత్‌కు కూడా వర్తిస్తుందని అన్నారు.

—:o:—

రాజధానిలో టోకువ్యాపారి అరెస్టు

హైదరాబాద్, మే 23: హైదరాబాద్ బేగంబజార్ ప్రాంతంలోని ఆహార ధాన్యాల టోకు వ్యాపారసంస్థ అయిన రాంఘన్ సత్యనారాయణ మేనేజింగ్ పార్టనర్ శ్రీ తారాచంద్ రాధిని అంతరంగిక భద్రతా చట్టంక్రింద ఈ నెల 22 న పోలీసులు అరెస్టు చేశారు. ప్రజలకు నిత్యావసర వస్తువుల సరఫరాకు భంగకరంగా ప్రవర్తిస్తున్నందుకు రాధి అరెస్టు జరిగింది.

మెదక్ జిల్లా నుంచి కర్నాటకకు బియ్యం దొంగరవాణా సాగిస్తున్నందుకు రాధిని నిఘా విభాగం వారు యిటీవల అరెస్టుచేసి వున్నారు.

నగల వర్తకుని మోసగించిన యువకుని అరెస్టు

బెంగుళూరు, మే 23: 13713 రూపాయల మేరకు ఒక బంగారు నగల వర్తకుని మోసం చేశాడన్న అభియోగంపై 23 ఏళ్ల యువకుని అరెస్టు చేసినట్టు పోలీస్ కమిషనర్ నిన్న చెప్పారు.

ఆ యువకుడు మే 11న నగల వర్తకుని వద్దకు వెళ్లి 500 రూపాయల విలువగల ఒక బంగారపు ఉంగరం కొని దాని భర్తీకుకు నగదు బదులు చెక్కు ఇచ్చాడు. వర్తకుడు దానిని నగదుగా మార్చుకొన్నాడు. ఆ తర్వాత ఆయువకుడు మే 14, 16, 17 తేదీలలో అదే వర్తకుని వద్ద 13713 రూపాయలు విలువకు నగలుకొని చెక్కులు ఇచ్చాడు కాని ఆ చెక్కులు మారలేదు.

వర్తకుడు చేసిన ఫిర్యాదుపై పోలీసులు ఆయువకుని పట్టుకున్నారు. ఆ సమయంలో అతడు సైకిళ్ల దొంగతనం కేసు సందర్భంగా కోర్టుకు హాజరై వస్తున్నాడు.

రైల్వేయింజన్ మరమ్మత్తు చేస్తుండగా ప్రమాదం: ఒకని మృతి

కడప, మే 23: నందలూరుదగ్గర మొన్న సంగళవారంనాడు రైలు ఇంజను బాయిలరు నుంచి ఆవిరి ఒక్కసారిగాబయటకు రావడంలో చంగయ్య అనే బాయిలరు తయారీదారుడు అక్కడికక్కడే మరణించాడు. మరో నల్గురికి శరీరం కాలిపోయింది. బాయిలరును మరమ్మతు చేస్తుండగా ఒక చోట వేలు పెట్టి అవిరి అస్మాత్తుగా బయటకు వచ్చింది. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. రైల్వేపోలీసులదర్యాప్తు చేస్తున్నారు.

భాట్మండు, మే 21 : ఒక జపాన్ సర్వతోముఖ బృందం ఈ నెల 13న నేపాల్‌లోని గంగపూర్ణ శిఖరాన్ని ప్రాణవాయువు సహాయం లేకుండా ఎక్కగలిగినట్టు ప్రకటన జరిగింది.

బస్సు బోల్తా : 35 మందికి గాయాలు

మైసూరు, మే 23 : కోయంబత్తూరు నుండి మైసూరుకు వస్తున్న బస్సు నిన్న సాయంత్రం బోల్తా కొట్టింది. 35 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిలో 11 మందికి తీవ్రగాయాలయాయి. కృష్ణ కాలేజ్ ఆసుపత్రిలో చేర్చారు.

కీకారణ్యాలలో విధేయులైన రైల్వే కార్మికుల దాచివేత

న్యూఢిల్లీ, మే 23: బొంబాయి ప్రాంతంలోని రైల్వే ఉద్యోగులలో కొంతమంది తీవ్రవాదులు మే 9వ తేదీన పరేల్, భైకుల్లా, మాతుంగా, కుర్లా కార్‌షెడ్లు, వర్క్‌షాపులకు చెందిన నిధెయులను, కార్మికులను, గణనీయమయిన సంఖ్యలో అపహరించుకొనిపోయారని రైల్వేశాఖ వర్గాలవారు ఇక్కడ వెల్లడించారు.

కొంతమంది కార్మికులు తప్పించుకొనివచ్చి కనులలో చేరారు. తీవ్రవాదులు అలాగ ఉద్యోగులు తమ తోటి కార్మికులను కళ్ళకు గంతలుకట్టి తీసుకొనిపోయి కల్యాణ్ చుట్టుపట్ల గల కీకారణ్యాలలో దాచివేశారని వారు చెప్పారు. ఆ కార్మికులు ఎక్కడవున్నదీ వారి కుటుంబాలకు తెలియడం లేదు.

లభ్యస్థానాలను కనుగొని బందీయయిన కార్మికులకు విముక్తి కల్గించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం అడవుల గాలింపునకు ఏర్పాట్లు చేసింది.

టోరాంటో, మే 23:ఇజ్రేల్ విమానాలు నిన్న లెబనాన్ దక్షిణ భాగంలోని మూడు ప్రాంతాలలో నపాం బాంబులు వేసిందని పాలస్తీనా వార్తాసంస్థ 'వఫా' ప్రకటించింది.

రాష్ట్రంలో ఫ్లోరోసిస్ వ్యాధి నిరోధానికి బలవర్ధక ఆహార పరిశోధనాసంస్థ సిఫార్సులు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

న్యూఢిల్లీ, మే 23: నాగార్జునసాగర్ డామ్ నిర్మాణంవల్ల రిజర్వాయర్లు చాలా భారీఎత్తున నీరు నిల్వ ఉంటున్న కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పెక్కు ప్రాంతాలలో వేలాది యువజనులకు ఫ్లోరోసిస్ వ్యాధివచ్చి జీవితాంతం అవిటివారుగా తయారవుతున్నారని అక్కడ అధికారవర్గాలు తెలిసింది.

నాగార్జునసాగర్ రిజర్వాయరులో భారీ ఎత్తున నీరు నిల్వ ఉండటంవల్ల భూగర్భంలోని నీటిపట్టం పెరుగుతున్నదని. తత్ఫలితంగా భూమి ఉపరితలంలో క్షారాలు అధికం అవుతున్నాయని హైదరాబాదులోని జలవర్ధకాహార పరిశోధన జాతీయ సంస్థ తెల్పింది.

రిజర్వాయర్‌లో ప్రస్తుతం 192 టిఎంసి ఘనపుటడుగుల నీరు నిల్వ ఉంటున్నది. ప్రాజెక్టు నిర్మాణం, కుడి, ఎడమ కాలువల ప్రవేశం పూర్తి అయిన తరువాత రిజర్వాయర్‌లో 564 టిఎంసి ఘనపుటడుగుల నీరు చేరి 20 లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సదుపాయాలు అభివృద్ధి అవుతాయి. ఇంతవరకు ఈ ప్రాజెక్టు నిర్మాణం కు 191 కోట్ల ఖర్చు చేశారు. 10.9 లక్షల ఎకరాల భూమికి నీటిపారుదల వసతులు ఏర్పడ్డాయి. ప్రాజెక్టునిర్మాణం పూర్తి కావడానికి మరో 62 కోట్ల ఖర్చుకలదనిపించుకుంటుంది. ప్రస్తుత అంచనాలు తెల్పుతున్నారు.

ఫ్లోరోసిస్ వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి జలవర్ధక ఆహార పరిశోధన జాతీయ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించిన [illegible] తెలియచేసింది.

రాజధానిలో రైలుబండ్ల నడక

హైదరాబాద్ మే 23: ఈనెల 24 వ తేదీనుండి ఈ నగర పేర్కొన్న రైలుబండ్ల రాకపోకలు సాగిస్తాయి.

గుంటూరు — సంద్యాల పాసింజరు, గుంటూరు — నర్సారావుపేట పాసింజరు గుంటూరు — గ్రోణావరం మధ్య దుంటూరు — గడగ్ పాసింజరు రాకపోకలు పునరుద్ధరిస్తారు. 25 వ తేదీ ప్రోదాచలం నుండి బయలుదేరుతుంది.

ఖమ్మం జిల్లాలో కొత్త పరిశ్రమలు

ఖమ్మం, మే 23 : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ, లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ, ఫైనాన్సు కార్పొరేషను, పరిశ్రమల శాఖలకు చెందిన సాంకేతిక నిపుణుల బృందం 20, 21 తేదీలలో ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ టి. పార్థసారథి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పారిశ్రామిక వేత్తలు కలుసుకొని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చిన 93 మంది పారిశ్రామిక వేత్తల దరఖాస్తులను ఖరారు చేసింది.

ఈ పరిశ్రమలకు మొత్తం పెట్టుబడి 88 లక్షల రూపాయలు. 1100 మందికి ఉద్యోగావకాశాలు ఉన్నాయి.

త్వరలో నెలకొల్పుతున్న 15 పరిశ్రమలకు ఖమ్మం ప్రాంతంలో స్థలాలు ఖరారు చేసినట్టు కలెక్టర్ చెప్పారు.

మదిర, సత్తుపల్లి, ఎర్లాండు, భద్రాచలం వంటి తాలూకా ప్రధానకేంద్రాలలో 15 నుంచి 20 పరిశ్రమలు నెలకొల్పుతారనిఆయనచెప్పారు.

పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. వీరాస్వామి ఈ కొత్త పరిశ్రమలను గురించి వివరించారు.

శ్రీ పి.వి. విదేశ యాత్ర విశేషాలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 23: మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విదేశ యాత్రానంతరం మొన్న రాత్రి ఢిల్లీ నుంచి విమానంలో హైదరాబాద్ వచ్చినప్పుడు వారి మిత్రులు వారికి హృదయపూర్వకమయిన స్వాగత మిచ్చారు. హైదర్‌గూడాలోని ఆయన బసకు నిన్న వచ్చిన వారిలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, శ్రీ మాగంటి అంకినీడు, శ్రీ రాజ రామవాధం ప్రభృతులు వున్నారు. శాసనసభ్యుడు శ్రీ చిక్కిలం శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యుడు శ్రీ గోవిందసింగ్ ప్రభృతులు ఆయనను కలుసుకొన్నారు.

శ్రీ నరసింహారావు ఉస్మానియాఆసుపత్రిలో విశ్రాంతి తీసుకొంటున్న మంత్రిశ్రీ బసిరెడ్డిని మాజీమంత్రి శ్రీ వడ్డే నాగేశ్వరరావును చూశారు.

ఇంగ్లాండ్, అమెరికా, జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ మున్నగు దేశాలలో సంచారం చేసివచ్చిన శ్రీ నరసింహారావు తాము వ్యక్తిగత హోదాలో ఆ పర్యటన చేశామన్నారు అమెరికాలో ఆంధ్ర సంఘంవారిని భారతీయులను ఆ దేశం ప్రముఖులనుకలసికొని మన దేశ వ్యవహారాల గురించి మాట్లాడుకున్నారు. అధికారులు ఎలా పర్యటన చేసినందువల్ల ఒకరి నొకరు అర్థం చేసుకోడానికి సన్నిహిత సంబంధాలు ఏర్పడడానికి వీలు కాగలదన్నారు.

దక్షిణ ఆసియాలో భారతదేశం నాయకత్వం వహించగల స్థితిని గురించి తాము లండన్‌లో మాట్లాడిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

వారంబట్టు అత్యల్పకాల వ్యవధిలో గమనించకూడని విషయాలు తెలుసుకొన్నారని అన్నారు

మేడబాల్కనీ కూలి 21 మంది మృతి; 50 మందికి గాయాలు

న్యూఢిల్లీ, మే 23 : ఇక్కడకు 35 మైళ్ళ దూరంలో హర్యానా రాష్ట్రంలోని గురుగావ్ జిల్లాలో సోనా పట్టణంలో నిన్న రాత్రి ఒక మేడ బాల్కనీ కూలి 21 మంది మరణించారు. సుమారు మరో 50 మంది గాయపడ్డారు. చనిపోయినవారిలో స్త్రీలు, పిల్లలు ఎక్కువగా ఉన్నారు.

గాయపడినవారిని సోనా, గురుగావ్ సివిల్ ఆస్పత్రులలో చేర్చారు. సుమారు పదిగంటల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

బెంగుళూరు విశ్వవిద్యాలయంలో తెలుగు ఆచార్యపీఠం

బెంగుళూరు మే 23 : బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలలో ఈ ఏడాది ఆచార్య పీఠాలను ఏర్పాటు చేస్తున్నారు. కర్నాటక విశ్వవిద్యాలయం కూడా ఇలాంటి ప్రతిపాదనను పరిశీలిస్తోంది. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మల్లికార్జున స్వామి నిన్న శాసన మండలిలో పై విషయాలను తెలియజేశారు.

విద్యుద్ఘాతానికి 5 గేదెల మరణం

భీమవరం, మే 23 : భీమవరం, దాని పరిసరాలలో నిన్న సాయంకాలం పెద్ద ఎత్తున వర్షం వచ్చింది. పూరిండ్లకప్పులు ఎగిరిపోయాయి. గుమ్మడూడిగ్రామంలో విద్యుత్ స్థంభం పడిపోయింది. ఈ సంఘటనలో విద్యుద్ఘాతానికి గురిఅయి అయిదుగేదె లూపాయల విలువయిన గేదెలు చనిపోయాయి. పరం, గారిపల్లి మామిడిలోటలకు, ఇతర తోటలకు దెబ్బతగిలింది. [illegible]

మే 20వ తేదీన న్యూఢిల్లీ రైల్వేస్టేషనులో అస్సాం మెయిలు నుండి దిగుతున్న ప్రయాణికులు

(8వ కాలం తరువాయి)

ఎస్. సామసుందరం, ప్రధాన న్యాయమూర్తులు శ్రీ పి. రాజమన్నార్, శ్రీ కె. సుబ్బారావు, మద్రాస్ హైకోర్టు జడ్జిక్ ప్రాసిక్యూటర్‌గా ఉండిన శ్రీ వి. ఎస్. ఎతిరాజులు దగ్గర న్యాయవాదిగా పనిచేశారు. 1954 ప్రాంతంలో బిర్లా [illegible] అయ్యారు. 1959లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిస్వారుగా నియమితులయ్యారు.

డిస్టిలరీ (పాసీడింగ్) (టిబ్యునల్ సేల్స్‌టాక్స్ ఆపీలేట్ (టిబ్యునల్ చైర్మన్‌గాను, గుంటూరు, హైదరాబాద్ సెషన్స్ జడ్జిగాను పనిచేశారు. న్యాయవాదిగా పంజాబ్ లోనూ, లాహోర్‌లో లాహోరీయాలో మంచి ఆదాయం చూపేవారు.

రాష్ట్రంలో ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీల ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 23 : రాజమండ్రి, విజయనగరం, ఏలూరు, నెల్లూరు, వరంగల్ పట్టణాలలో ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలను నెలకొల్పే ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో వున్నాయని ఇక్కడ తెలియవచ్చింది. రాజమండ్రి ఎక్స్ఛేంజి 2700 లైన్లతో 1976 లోను విజయనగరం ఎక్స్ఛేంజి 1000 లైన్లతో 1976 లోను ఏలూరు ఎక్స్ఛేంజి 1200 లైన్లతోను 1978 లోను, నెల్లూరు ఎక్స్ఛేంజి 2100 లైన్లతో 1976 లోను, వరంగల్ ఎక్స్ఛేంజి 900 లైన్లతో 1976 లోను పని ప్రారంభించే అవకాశం వుంది.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమన్వయం పంపిన వివరాలమేరకు ఆంధ్రప్రదేశ్ పోస్టు మాస్టర్ జనరల్ పై విధంగా తెలియజేశారు.

లాప్రస్తుతం టెలిఫోన్ సౌకర్యాలు మెరుగు పరచడానికి దాదాపుగా ఒకటి రూపొందుతున్నట్లు తెలిసింది.

FREE BOARDING & LODGING
జి. డి. నాయుడు
ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు
కావలి (పోస్టు) నెల్లూరు జిల్లా
ఆంధ్రప్రదేశ్ (వయస్సు సాంకేతిక విద్యాశాఖచే గుర్తింపబడిన ఇండస్ట్రియల్ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు కోర్సులో 1974—75 సంవత్సరములకు ప్రవేశములు నోటిఫికేషన్
1. మోటారు మెకానిజం — 1 సంవత్సరము.
విద్యార్హతలు : 7 వ తరగతి.
వయస్సు 13సం. నుండి 18 సం.లు. అభిక వయస్సుగలవారి విషయమై డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారి ఉత్తర్వులకు లోబడి ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశము తీయబడును. క్షణపూర్తిచేసి ఇండస్ట్రియల్ స్కూలు లీవింగ్ సర్టిఫికేటు ఎగ్జామినేషన్‌నందు ఉత్తీర్ణులైన వారికి ఆంధ్రప్రదేశ్ ఎల్.టి.సి. రోలు, సర్వీసెంటు వర్క్‌షాపులోను, క్వాలిఫైడ్‌మెంటు సంస్థలలో మెరిట్ నిబట్టి ఉద్యోగమెంటుకు అర్హతలు కలవు. 20 సంవత్సరముల లోపు వయస్సుగల వారికి [illegible] ప్రవేశములు ఇవ్వబడును. క్షణ సెప్టెంబరులో 10 కారు విద్యార్థులు తప్పనిసరి నెలకు రు. 15లు ఇవ్వబడును. అప్లికేషన్ మరియు [illegible] 30—6—74 తేదీకి [illegible]

గంటల పంచాంగం

శ్రీఆనందనామ సం. జ్యేష్ఠ శు. తదియ: 1974 వ సం. మే 24 శుక్రవారం
అర్క: శుద్ధ. తదియ. సా. 6.01, అర్ధరా: రా. 1.29, వర్జ్యం: సా. 11.13 మొదలు 12.41 వరకు.

1974 వ సం. మే 25 శనివారం
అర: శు. చవితి: సా. 3.10, భానోదయం: రా. 11.28, వర్జ్యం: సా. 12.28 మొదలు 1.56 వరకు.

శిపలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఉతులేయవి యొనరించిన
కరవర యుత్సీయము తన మనంబునకగు దా
పొదులకు నవి సేయుకునికి
కరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ శు. తదియ:
శు క్ర వా రం

దు ష్ప్ర చా రం

—:o:—

అణుశక్తి ప్రయోగ పరీక్ష అనంతరం భారతదేశంమీద ప్రపంచ రాజ్యాలు, పత్రికలు రకరకాల విమర్శలు, వ్యాఖ్యలు చేస్తున్నాయి. అణుశక్తి వినియోగ దక్షత చేకూరడంతో భారతదేశం హటాత్తుగా శక్తివంతమై పోయినట్టు అంచనా వేస్తున్నాయి. భారతదేశంతో ఇక వ్యవహరించవలసిన తీరులో మార్పు రాక తప్పదని అంటున్నాయి. ఉపఖండంలో సైనికంగా సమ ఉజ్జీ విధానాన్ని అనుసరిస్తూ భారత్‌కు ఇంతకాలంగా చిక్కులు కలిగించిన దేశాలు కొత్త విధానాలను రూపొందించాలని హెచ్చరిస్తున్నాయి. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్‌ల విమర్శలు వాని పూర్వ చరిత్రకు అనుగుణంగా మనకు వ్యతిరేకంగా వుండడంలో ఆశ్చర్యం లేదు. ఆసియా—ఆఫ్రికా దేశాల భావాలు మనకు సుముఖంగా ఉండడంలో వైరుధ్యం లేదు. ఇక పాకిస్తాన్ ఆందోళన, ప్రచారం ఉపఖండంలో దాని అవసరాలకు అనువుగానే వుంటుంది. పశ్చిమ రాజ్యాలనుంచి పొందిన ఆయుధ సహాయంతో ఇంతకాలంగా అది పెంచుకున్న సైనికశక్తి, బంగ్లాదేశ్ విషయంలో దెబ్బతినిపోయింది. సిమ్లా ఒప్పందం ద్వారా భారత్—బంగ్లాదేశ్‌లతో స్నేహ సంబంధాలకు విధిగా అది ప్రయత్నం చేయవలసి వచ్చింది. ఆ ప్రయత్నాలతో పాటు తిరిగి సైనిక శక్తిని పెంచుకునే సన్నాహాలు పరోక్షంగా చేస్తూనేవుంది. ఇప్పుడు భారత్‌కు అణుశక్తి వినియోగ దక్షత అభివృద్ధి చేయడంలో ఆ సన్నాహాలు మరింత బహిరంగంగా చేయడానికి సన్నద్ధమయింది. దాని మిత్ర రాజ్యాలు కూడా అందుకు సహాయపడవచ్చు. కాని ఇక్కడ గమనార్హమైన సంగతి ఒకటి ఉంది. చైనా అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిపినప్పుడు, పాకిస్తాన్ గాని, దాని మిత్ర రాజ్యాలు గాని ఇప్పటివలె పెద్దగా ఆందోళన చెందలేదు. అలాగే ఫ్రాంసుఅణ్వస్త్ర పరీక్షలు సాగించినప్పుడు పాశ్చాత్య దేశాల విమర్శలు అంతగా వినిపించలేదు. దీనిని బట్టి వీని విధానాలను, రాజకీయ ధోరణులను మనం సులభంగా గ్రహించవచ్చు. అలా కాక భారత్ భావాలను, పరిస్థితులను సరిగా అంచనావేసి, అర్థం చేసుకున్న బ్రిటిష్ పత్రిక, డైలీ టెలిగ్రాఫ్ రాసినట్టు "వాషింగ్టన్‌లో కొంత దిగులు కలిగి ఉండవచ్చు. భారత్ సాధించిన విజయానికి పాకిస్తాన్, చైనాలు చిన్నపోయి వుండవచ్చు. అయినా భారత్ త్వరలో అణ్వస్త్రం సమకూర్చుకున్నదనే అనుకుందాం. అది చెడ్డపని కావాలని ఎక్కడ వుంది? భారత్‌కు సంబంధించినంతవరకు ఈ కొత్త ఆయుధంవల్ల చైనాను గురించి దాని భయం తగ్గుతుంది. సైనికంగా సోవియట్ యూనియన్‌మీద అది ఆధారపడి వుండవలసిన అవసరాన్ని కూడా బహుశా తగ్గిస్తుంది. ఇవి అవాంఛనీయమైన ఫలితాలు కాబోవు''. ఈ అభిప్రాయాలు ఉపఖండంలో భారత్ ఉనికిరీత్యా వాస్తవానికి దగ్గరగా వున్నాయని అంగీకరించక తప్పదు.

చతుర్థ స్కంధము 88

ఆ ప్రత్యుత్తరం విని ప్రహ్లాదుడు పరమార్థపరిజ్ఞానంగలవాడు, తనకు మేలు కైవడి దక్షించవలసినదని దేవుకుని వెంబెట్టిన జిజ్ఞాసతో "గురువు పలికిన్! నీవు చెప్పినదా త్రిలోక సంపద! ఇందుకన్న ప్రత్యక్ష మనుజ జీవితాలలోనా నీవు చెప్పిన పుణ్యార్థ మన్నది ఉందురోయి గదా! కలదు అంటి నా యీ పుణ్యార్థం ఏ విధి చేత గెలవబడినదో" అని దేవుకుణ్ణి ప్రహ్లాదుడు ప్రశ్నించాడు:

భక్తాగ్రణీ! ప్రహ్లాదా! మనవాళ్ళాడు కర్మంలో నిత్య పరిశుద్ధులయి వారిని, అనుగుణంగా పుణ్యార్థమే ప్రత్యక్షమవుతున్నది. అయినంటే పరిశుద్ధి లేనివారికి ఆలాగుగా దరంగిణి అయినా పట్టే కళ్ళకు జలప్రవాహంగానే పరిణమిస్తున్నది! తీర్థయాత్రా సరు తెల్పుచున్నాను శ్రీ నారాణ్ణి ఆంతర్యంలో పరిశుద్ధుడు చేసుకోవలయు. చిత్తశుద్ధి చేకూరిన మీల పుణ్యతీర్థాల నేను మరింతగా బహు నీరు నుర్చుం ప్రసాదిస్తున్నది. అది లేని ఎడల ఎంతటి పుణ్య తీర్థ సేవ అయినా కలలను వ్యర్థమే! గంగానది ఒడ్డున, పట్నాలు, పల్లెలు కోట్లుగా విలసిల్లుతున్నవి గదా! అంతమాత్రాన అయా ప్రదేశాలలోని నివసిస్తు వారికందరికి విముక్తి లభించుట లేదు గదా! బాగినదే జరుం సేవించినంతలోనే ఆ పదివిత్తు నీట మునిగినంతలోనే ఒకరికే దేహమాత్రము లేదు! ఎటువంటి వారికయినా మనుష్య పవిత్రమయినప్పుడే గంగాదేవి సమువిత ఫలితం ప్రసాదిస్తున్నది!

పుణ్యతీర్థాలలో నివాసం మిక్కిలి కష్టసాధ్యము! అప్పుట్ల చేసిన పాపకృత్యం రవంతయినా అది బహు ఘోర పాతిత్యమై వెన్నాడుతున్నది! ఎప్పుడు చేసిన పాపమయినా తలిక్కగా తొలగియుకోవచ్చును. కాని పవిత్ర తీర్థాలలో చేసిన పాపకార్య ఫలితాలు బహు దుస్సహ తొలగిపోవు! ఇది మనుష్యుడికి యథార్థమును!

ఇదే నీ జిజ్ఞాస తొలగిస్తున్నాను! భక్తా! ఇప్పుడు నువ్వుకుడవై అలరించుచున్నావు! ఇదే మీలో ఉన్నకొద్దీ పుణ్య తీర్థ అన్నది. అని భక్తి అని ఇనుమత్తంగా సత్యంబంధ సరిగా వివరిస్తున్నారు? అయితే ఆ తీర్థాన్యంతరోనే, పవిత్రమను, ఉత్కర్షమను, పుణ్యమనుగా అన్నది మిక్కిలి పవిత్రములై ఉన్నారుతున్నవి. దానిని నేనిలనిలుండుటవల్ల అసుర సుకృతులకి చేకూరు తున్నది.

ప్రహ్లాదుడు ఆ ప్రతిసమాధానం విని ఆ పవిత్ర తీర్థాలు మరాడు నేనిలనవలె ఇనే సంకల్పంతో పరివార సహితుడై ప్రస్థానం ప్రారంభించాడు. మరికొంత కాలానికి నైమిశారణ్యంలో ప్రవేశించి, అచ్చట స్నానజపతపోదాన ధర్మాదు లన్ని యథావిధిగా నిర్వర్తించాడు. ఆ పైన మార్గ మధ్యంలో ఎచటనయిన పుణ్యతీర్థాలు కొన్ని సందర్శించి పరివారంతో తిరిగి పురోగమించాడు.

మరికొన్ని దినసాలా విధంగా సాగిపోయిన పిమ్మట ఆతని కనుక దూరంలో సరస్వతినదీమతల్లి కన్నతల్లివలె కన్పట్టుట సాక్షాత్కరించినది. ఆ వాహిని తీరంలో అంటుకుత్తగా నెలకొన్న తరుల తంపై గుమిగూడిన పులుగుల కలకలంతోబాటు, పూలగుత్తులపై జంబుమ్మని రవళిస్తున్న తుమ్మెదల ఝంకారధ్వని చలువైపుల అలముకున్నది. మునీంద్రుల లనికులు ఆ ఏటి నీటిలో ప్రవేశించి ప్రగాఢ భక్తి యుక్తులయి, స్నాన సంధ్యాదు లాచరిస్తున్నారు. సందరించి సంతలోనే సమస్త ఘోర బహు పాతిత్యాలుండి పరిపూర్ణ విముక్తి కలిగిస్తున్న ఆ నదిలో స్నానాదికం ముగించుకుని హిరణ్య కశ్యుని కుమారుడు తిరిగి తన తీర్థయాత్ర కొనసాగించాడు.

అటు పిమ్మట ఆ దానవాదీశ్వరుని సమక్షంలో కొమ్ములతో, రెమ్ములతో ఢీకొన్నిట వ్యాపించిన ఒక పెను మర్రి కానుపించినది. దాని చల్లని నీడలో [illegible]శ్రమ మొకటి గోచరించినది. ఆ పటుస్పర్శం శాఖలలో అమర్చిన అమ్ములు పొదులపై పు చూచి ప్రహ్లాదుడు మిక్కిలి ఆశ్చర్యపడి "ఇచ్చట నీవు ఉనికి కేమి కారణము?" అని పరిపరివిధాల భావించుచున్నాడు. ఆదే తరుణంలో ఆశ్రమం ముంగిట కృష్ణజినంవేసి నమా నీనులలు నిశ్చల ధ్యానంలో నిరంతర తపశ్చర్యలో మైమరచిన వృద్ధ తపోనిధి తిరుపు సాక్షాత్కరించారు. వారి పజ్జవే దండ కమండలువులలోబాటు, అమ్ములపొదులు రెండు చూచిన్నవని జటాభారంతో రవంత వంగినట్టున్న ఆ వృద్ధ మహర్షుల సమీపించినంతలోనే ప్రహ్లాదుడు పట్టరాని క్రోధంతో భగ్గుమని ప్రజ్వలించి, చంద్ర వెన్నెలవలె మండుతున్న కుబుడోయితో వారిని నిరూపించి, "దొంగజడదారులారా మీ కొంగ జపాలవల్ల ఇంతటి దాంబికతనా? పరిత దేమి ఉన్నది? ఆయ్యా మీరు ముమ్మీరులు లేరా? తపోనిధు [illegible] అలా నాకు [illegible] ఇది మీకు తగునా?" అని ప్రశ్నించాడు.

వారిది మీ కిన్నుల్ల పకపకలేసి, కుతకుతప్పి, "ఓహో! మీ గొడు నీ లేమ? నరనారాయణులమ్ము మమార్థులము నేనను! బ్రాహ్మణ క్షాత్ర ధర్మ లవలంబించినందు వల్లనే మా పజ్జనే ఎల్లమ్ము లంచురున్నాము కుడిని కూరుచోక, అనవసరంగా నీకి ఎత్రగైరవేల? మరి నోరెత్తక ఇప్పుడాంచే మరలిపో! పో. పో" అని గర్జించారు.

ప్రహ్లాదుడు అధిక్షేపవాక్కు లాలించి సంతలోనే ఒక్కమారుగా నేలు గుమ్మరించిన అగ్నిహోత్రజ్వాలవలె మరింతగా చెలరేగి "మందమందులారా! తపస్సుణ్యాల దుస్వార్థాలలో మీరిరువురు ఏకీభవించినా ఒకింత తలువా నాతో సరిపోగలరా? అంతేకాదు! ఒకవేళ నాతో తలపడి పోరాడదలిచినవక్షంలో ఇదిగో, ఇప్పుడే మీ తల పొగరడగించి నేలరు గలను జాగ్రత్త" అని దురహంకారావేశంతో హుంకరించాడు.

ఆ మదోద్ధత గమనించి సరుడు దుర్వార క్రోధోద్రిక్తుడై దనుజోత్తమలు ముకుళించి, "దురాత్మా! యుద్ధం చేయవలసిన నీ చేతుల కంటిటి తిట్టు కలిగిన ఎడల మరి ఆలస్యంక మాతో తలపడి పోరుడు! క్షణంలోనే నీ శిరస్సు దేయుశకలాలుగా విదలించి చేయగలను! రా! రా!" అని ఎలుగెత్తి గర్జించాడు. ప్రహ్లాదు డుత్తర క్షణంలోనే హుమ్మని హుంకరించి, చేతితో విల్లందుకుని భయంకర రణుజ్ఝంకారంతో దిక్కులన్ని ఒక్కుమ్మడిగా పిక్కటిల్లజేసి కరకు అమ్ములకట్టి సరునిపై ప్రయోగించాడు. అయితే అతడంతలోనే వాటిని చేయట్టి ఆ బాణంతోబాటు అతని పిల్లు తుత్తునియలుగా విదలించాడు.

నా చేత్యాధిపతి ప్రహ్లాదు డంత మాత్రాన్ సమ్మెర్యమవ ప్రాణంలో వారిని విల్లందుకు తీర్థ దారాన మొకటి సరుని సంధించి బాణం పాలించాడు. ఆ మునీ మనుజ సమ్ముంలోనే శార్దూలేశ్వరుని భుజ మధ్యం ఐయంతర శరంతో ప్రనాదంగా ప్రహరించాడు. ఆ దారుణాఘాతంతో దైత్య నాథుడు ఒడిలోనుండి మూర్ఛిల్లినా శ్రీఘ్రమే తిరిగి తేరుకుని సరుని నెమ్మనస్సై శరం పర లొక్కుమ్మడిగా ప్రయోగించాడు. అయితే ఆ తపోనిధి వాని నమ్మంటిని పైడిపుంఖాల కరకుటమ్ములలో మధ్య మార్గంలోనే రెండుగా ఖండించి, అసురాధిపతి గర్వం నిశ్శేషంగా నిర్మూలించాడు. అయితే అంతలోనే ప్రహ్లాదుడు తిరిగి విల్లందుకున్నాడు. ఒండొరుల సమ్మారించి తిరవలెనన్న దృఢ దీక్షతో వారుభయులు ప్రళయ కాల మేఘాలవలె ఒక రోకలినీరాద నిరంతర శర వర్షం కురిసించారు. ప్రహ్లాదుడు సరపువునిపై పైడిపుంఖాల బాణావళి నిరంతరంగా కురిసించి గొంతెత్తి గర్జించాడు.

ఆ ప్రహారంగా ఒండొరుల నోటిందిన తిరవలెనన్న అచంచల దీక్షలతో పోరాడుతున్న ఆ సరప్రహ్లాదుల సంగ్రామం తిలకించవలెనన్న చేయుకలలో అమరు లనేకులు ఆకాశంలో బారులుతీర్చి నిలుచున్నారు. ఆ భీషణ సమరం తిలకించి భయాందోళిత లయిన ప్రియాంగనల ఆలింగనాలలో పులకిస్తూ ఆ ఉభయులమీద నిరంతర పుష్ప వర్షం కురిపించారు.

(సశేషం)

తత్వపదిక
పి.గణపతిశాస్త్రి



దిన వార ఫలాలు వ్రాసే మహేష్!

ఆంధ్రప్రదేశ్‌లో అనేకమంది ఆసామి మహేష్ అని, ఆంధ్రపత్రిక దిన వార ఫలాలు వ్రాస్తున్నారని తాడేపల్లి ఒక వ్యక్తి వాలమంది దగ్గర డబ్బు వసూలు చేస్తున్నట్టు తెలిసింది. "అనగనగా ఒక తండ్రి" చిత్ర నిర్మాత కూడా తనేనని కొంతమందిని నమ్మించినట్టు తెలియవస్తోంది.

ఎవరయినా అలా పేరు చెప్పుకుని పప్పు ఏదేని సహాయం అడిగితే వెనుకపాకండి. దిన వార పత్రికలలో నక్షత్ర ఫలం వ్రాసే జ్యోతిష్కుడు, అనగనగా ఒక తండ్రి చిత్ర నిర్మాత యీ పోటోలో ఆగుపించే డి. పుమా మహేశ్వరరావు అన్న విజ్ఞాన్ తెలుసుకోండి. వీరి పేరును వుపయోగించి ఎవరైనా మోసం చెయ్య ప్రయత్నిస్తే వారిని దగ్గరున్న పోలీసు స్టేషనులో, అప్పజెప్పండి.

ఈ మహేష్‌కి గిట్టనివాళ్ళు ఎవరైనా వున్నారేమో. వాళ్ళు చేసే అక్రమాన్ని మోసాన్ని అరికట్టండి. నిజమైన మహేష్‌ను యీ పోటోలో చూడండి.

దినఫలం

24-5-1974 శుక్రవారం

శక సం. 1896 జ్యేష్ఠబహుళం 3

★ మేషం: మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. ఆరోగ్యం బాగుంటుంది. వివాద పాంక్షేపాల్లో పాల్గొంటారు.
★ వృషభం: రావలసిన డబ్బు అందుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి.
★ మిథునం: అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది.
★ కర్కాటకం: వృత్తిలో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. వ్యతిరేక వైన వార్తలను వింటారు.
★ సింహం: ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.
★ కన్య: అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. బంధువులకు సహాయం చేస్తారు.
★ తుల: మీ కార్యక్రమాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.
★ వృశ్చికం: ఆందోళన కలుగుతుంది. సహనముతో కూడిన వ్యవహారాల్లో క్షేమం రావచ్చును.
★ ధనుస్సు: ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరగలదు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
★ మకరం: అనవసరమయిన సందేహాలు కలుగుతాయి. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.
★ కుంభం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. వివాద కాలక్షేపాల్లో పాల్గొంటారు.
★ మీనం: సామాన్యమైన పనులకు కూడా ఎంతో కృషి చేయవలసి వస్తుంది. సాటి వారిలో గౌరవం లభిస్తుంది.

— మహేష్.

భారత ఆహారసంస్థ ఖర్చులు తగ్గించే మార్గాలు: అధికారుల సంఘ సిఫార్సులు

న్యూఢిల్లీ, మే 23: భారత ఆహార సంస్థ నిర్వహణ ఖర్చులు తగ్గించే మార్గాలను సూచించడానికి గత సంవత్సరం నియమించబడిన అధికారుల సంఘం నాలుగు రంగాలలో ఖర్చులను గణనీయంగా తగ్గించవచ్చునని తెల్పుతూ, వాటిని అమలుపరచడానికి ప్రయత్నం జరగాలని సూచించింది.

సంఘం ప్రభుత్వానికి ఇటీవల సమర్పించిన నివేదికలో ఖర్చులు తగ్గించడానికి సూచించిన నాలుగు రంగాలు: రవాణా ఖర్చులు, సరుకును నిల్వచేయడంలోనూ, ఒక చోట నుంచి మరొక చోటకు తరలించడంలోనూ వచ్చే నష్టాలు, కేంద్ర ప్రభుత్వం నుంచి, స్టేట్ బ్యాంకు నుంచి జాతీయం చేయబడిన బ్యాంకుల కన్సార్టియం ద్వారా ఆహార ధాన్యాన్ని అరువు తీసుకునే అప్పులకు చెల్లించవలసి వచ్చే వడ్డీలు; పరిపాలనా ఖర్చులు.

1973 జనవరి మాసంలో కేంద్ర వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ఈ సంఘానికి కేంద్ర ఆహార శాఖ కార్యదర్శి శ్రీ సి. డి. ఎస్. జాసేజా అధ్యక్షుడు వహించారు. ఆర్థిక శాఖ ఖర్చు కార్యదర్శి, ప్రణాళికా సంఘం కార్యదర్శి ఆహార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ సంఘంలోని ఇతర సభ్యులు.

ఒక విధంగా చూస్తే ధాన్య వ్యాపారంపట్ల, ప్రభుత్వ విధానంలో వచ్చిన మార్పు మూలంగా ఈ సంఘం సిఫార్సుల విలువ అవశ్యకత అలా వినకు హరించుకు పోయిందని చెప్పవచ్చు.

గోధుమ, బియ్యం వ్యాపారాన్ని ప్రభుత్వం స్వీకరిస్తే చేసుకోవాలన్నది ఈ సంఘ స్థాపన ఏర్పాటుచేసిన సమయంలో ప్రభుత్వవిధానం. దరిమిలా ఈ సంఘం ఒక సంవత్సరానికిపైగా సమగ్రంగా పరిశీలించింది. బియ్యం వ్యాపారాన్ని స్వాధీనం చేసుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం ఆపలు అమలుచేయవలేదు. (బియ్యం వ్యాపారాన్ని స్వాధీనం చేసుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటే). గోధుమ వ్యాపారాన్ని ఒకే ఒక సంస్థలో స్వాధీనం చేసుకుని సాధక బాధకాలను తెలుసుకున్న తరువాత ప్రైవేట్ రంగ వ్యాపారస్థులకు తిరిగి అవకాశం ఇస్తూ ప్రభుత్వం నూతన విధానాన్ని నిర్ణయించుకున్నది.

చౌక దుకాణాల ద్వారా ఆహార ధాన్యాల సరఫరాకు ఇస్తున్న సబ్సిడీ భారాన్ని పరిశీలించి, ఆ భారాన్ని క్రమేపి తగ్గించే పద్ధతిని సిఫార్సు చేయవలసిందని కూడా సంఘాన్ని కోరడం జరిగింది.

ఈ సందర్భంలో సబ్సిడీని రద్దు చేయాలనీ, వ్యాపార ఖర్చులను పూర్తిగా వినియోగదారులు నుంచే వసూలు చేయాలనీ సంఘం సిఫార్సు చేసింది. ఈ సబ్సిడీ పూర్తిగా గోధుమకే పరిమితమైంది. 1969—70 లో ఆహార సంస్థ కేంద్ర ప్రభుత్వం నుంచి కొనిన సబ్సిడీ మొత్తం రు 25.34 కోట్లు కాగా, 1971—72లో అది రు 70.93 కోట్లకు, 1972—73 లో రు 151.03 కోట్లకు పెరిగింది.

ప్రభుత్వం ఈ సిఫార్సులు పూర్తిగా ఆమోదించలేదు. అయితే సబ్సిడీ భారాన్ని కొంత వరకు తగ్గించడానికి గత సంవత్సరం నవంబరు మాసంలో గోధుమ అమ్మకం ధరను క్వింటాలుకు రు 12 లు చొప్పున పెంచారు.

ఈ ఏడాది గోధుమ సేకరణ ధర క్వింటాలు రు 105 లుగా నిర్ణయించారు. ఆహారధాన్యాలు గిడ్డంగులనుంచి అమ్మేధర క్వింటాలు రు 120.

—:o:—

తాష్కెంట్‌లో అల్లూరి సీతారామరాజు ప్రదర్శన

విజయవాడ మే 23 : తాష్కెంట్‌లో 3వ ఆఫ్రో ఏషియన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో అల్లూరి సీతారామరాజు ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంలోనే ప్రముఖ నటుడు కృష్ణ—నటి విజయనిర్మల నిర్మాత మామంతరావుగార్లు అక్కడకు వెళ్ళారు. వీరు జూన్ మొదటివారంలో స్వదేశానికి తిరిగి వస్తారు.

చక్కు, విద్యుత్‌కర్మాగారాలకు బొగ్గు పూర్తిగా సరఫరా

న్యూఢిల్లీ, మే 23 : రైల్వేసిబ్బంది సమ్మె ప్రారంభమయినదరిమిలా గతరెండువారాలలోను రైల్వేలు ఉక్కు కర్మాగారాలకు కావలసిన బొగ్గును, ముడిపదార్థాలను విద్యుత్ కేంద్రాలకు కావలసిన బొగ్గును పూర్తిస్థాయిలో తరలించాయని ఉక్కు కర్మాగారాలలోను, విద్యుత్ కేంద్రాలలోను బొగ్గు నిల్వలు సమ్మె ముందు రాలంనాటికంటే అధికంగా వున్నాయని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ తెలియజేశారు.

పెట్రోలియం రసాయనాల మంత్రిత్వశాఖ, ఆహారమంత్రిత్వశాఖ కోరినవిధంగా పెట్రోలియం ఉత్పత్తులను, ఆహారధాన్యాలను తరలించడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

గతరెండువారాలలోను రైల్వేలు సిమెంటు, ఎరువులు, పారిశ్రామిక ముడిపదార్థాలు మొదలయినవాటిని ఆయా ప్రాంతాలలో పరిస్థితిని బట్టి తగినంత సరిమాణంలో రవాణా చేశాయని కూడా ఆయన అన్నారు. దక్షిణమధ్య రైల్వే, సెంట్రల్ రైల్వే, దక్షిణరైల్వేలు సిమెంటును దాదాపు సమ్మెపూర్వపు స్థాయిలో తరలించగలిగాయని ఆయన పేర్కొన్నారు.

ఇనుక, సల్ఫర్ జిప్సం, సున్నపురాయి, బాక్సైట్, స్టూస్ ప్రింట్‌ముడిసరకులపరిశ్రమల ముడిసరకుపరిశ్రమలకు, గృహావసరాలకు కావలసిన బొగ్గు మొదలయినవాటి లోడింగ్ పెద్దఎత్తున ప్రారంభమయినట్టు ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఈ సరకుల రవాణా హామూలు స్థాయిలో జరుగుతోందని ఆయన అన్నారు.

సింగరేణి, పెరాస్, చాందా బొగ్గు గనుల నుంచి బొగ్గు లోడింగ్, రవాణా సమ్మె కాలంలో కూడా నిర్విఘ్నంగా సాగిపోయాయి అన్నారు. మధ్య భారత్ బొగ్గు గనుల నుంచి బొగ్గును వ్యాగన్లలోకి ఎక్కించడం సమ్మె పూర్వపు స్థాయిని మించిపోయిందని ఈ గనుల బొగ్గును సత్పిపు, దక్షిణ ప్రాంతాలకు సరఫరా జరిగిందని ఆయన వివరించారు.

దేశంలోని ఏ ప్రాంతంలోను కూడా ఆహార ధాన్యాలను, పెట్రోలియం ఉత్పత్తులను కొరత ఏర్పడకుండా చూడగలిగామని ఇది తాను సాధించిన ఘన విజయాలలో ఒకటని ఆ ప్రతినిధి అన్నారు.

గూడ్సు ప్రమాదం

గౌహతి, మే 23 : ఈశాన్య సరిహద్దు రైల్వేలోని గోషాయిగావ్ స్టేషను వద్ద ఒక గూడ్సు రైలుకు చెందిన ఆరు వ్యాగన్లు నిన్న ఉదయం పట్టాలు తప్పాయి. సాంకేతిక మయిన లోపం వల్ల ఈ ప్రమాదం జరిగినట్టు అధికార ప్రతినిధి చెప్పారు.

బొగ్గు గనుల అభివృద్ధికి కొత్త యోచనలు

న్యూఢిల్లీ, మే 23: ప్రభుత్వానికి చెందిన కొన్ని బొగ్గు గనుల అభివృద్ధి బాధ్యత టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీకి అప్పగించే పెట్టాలన్న ప్రతిపాదనను ఉక్కు శాఖ ఆమోదించినదంటూ కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆ శాఖ ప్రతినిధి నేడు ఖండించారు.

పారిశ్రామిక నిపుణుల నివేదికలో ఈ సందర్భంలో వచ్చిన ప్రతిపాదనలు ఇంకా పరిశీలనలో కలవని, కేంద్ర మంత్రివర్గం అనుమతి లేకుండా తుది నిర్ణయం జరగదని, ఇంకా ఆ నిర్ణయం జరగలేదని కూడా ఈ ప్రతినిధి వివరించారు.

ఎగుమతి పరిశ్రమలకు పూర్తి స్థాయిలో ఉక్కు సరఫరా: ప్రభుత్వం హామీ

న్యూఢిల్లీ, మే 23: ఎగుమతికి ఉద్దేశించే వస్తువును తయారుచేసే పరిశ్రమలకు కావలసిన ఉక్కును దేశీయ వనరులనుంచి గాని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం ద్వారాగాని పూర్తి స్థాయిలో సరఫరా చేస్తారు. ఉక్కు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఏ. వదూద్‌ఖాన్ నిన్న ఇక్కడ ఉక్కు ప్రాధాన్యతల నిర్ణాయక సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ పై విషయాన్ని ప్రకటించారు.

గత వారంరోజులలోను ఉక్కు కర్మాగారాల నుంచి తయారయిన ఉక్కును త్వరితగతిని రవాణా చేయగలిగినందుకు ఆయన రైల్వేలను అభినందించారు.

వర్తమాన సంవత్సరంలో దుక్కు యినుము 14 లక్షల టన్నులు లభ్యం, కాగలదని ఆయన తెలియజేశారు. 1973—74 లో 950మే టన్నుల దుక్కుయినుము మాత్రమే లభించింది. స్వాతంత్ర్యం తమ ఏర్పడ్డాక ఇదే అత్యధికమని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎక్కువపరిమాణంలో దుక్కు యినుము లభించగలదని శ్రీ వదూద్‌ఖాన్ అన్నారు.

అణ్వస్త్రాల ఉత్పత్తియోచన భారత్‌కు లేదు: హాక్సర్ వివరణ

లండన్ మే 23 : గత శనివారం జరిపిన అణుశక్తి పరీక్షను అణ్వస్త్రాల తయారీ కార్యక్రమంగాభావించడం భారత్‌లక్ష్యం కాదని భారత అణుశక్తి సంఘం సభ్యుడు శ్రీ పి.ఎన్. హాక్సర్ నిన్న పునరుద్ఘాటించారు.

బిబిసికూడా అణుశక్తి పరీక్షలు జరిపిన తొలిరోజుల్లో ఇలాగే చెప్పినదని శ్రీ హాక్సర్‌ను ఇంటర్వ్యూచేసిన బి. బి. సి. ఉద్యోగి పేర్కొనగా శ్రీ హాక్సరు అవునని సమాధానమిచ్చారు. అయితే బిటన్ కేవలం సైనిక ప్రయోజనాల కోసమే అణుశక్తి ప్రయోగాలను ప్రారంభించింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, సోవియట్ యూనియన్‌ల వైఖరిపూర్తిగా సైనికప్రయోజనాలకు ఉద్దేశింపబడినదే. మేము మాత్రం అణుశక్తిని అణ్వస్త్ర శక్తిగా మార్చబోమని ఎప్పుడూ చెబుతూనే వున్నాము అని ఆయన అన్నారు.

భారత దేశం పేదరికపు ఉద్దేశంతో ఈ ప్రయోగం నిర్వహించినట్టు పాకిస్తాన్ ప్రధాని భుట్టో చేసిన ప్రకటనను శ్రీ హాక్సర్ తిరస్కరించారు. భారతదేశం పాకిస్తాన్‌తో అతి క్లిష్టమైన సమస్యలపై సంప్రతింపులు జరిపిందని, తాను ఆక్రమించుకున్న భూభాగం సమగ్రత అత్యంత ప్రధానమని పేర్కొన్నది.

రాష్ట్రపతి పదవికి ఎన్నికలు ఆపే వీలులేదు: అటార్నీ జనరల్ నిరేన్ డే వాదం

న్యూఢిల్లీ, మే 23: రాష్ట్రపతి ఎన్నిక సమయానికి ఏదో ఒక రాష్ట్ర శాసనసభ రద్దు అయి ఉన్నప్పటికీ, పదవీ విరమణం చేయవలసిన రాష్ట్రపతికి ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తి కాగానే రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరపాలని భారత అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డే అభిప్రాయపడ్డారు.

రాజ్యాంగంలోని 71 —4 —అధికరణం క్రింద తలపెట్టినట్టుగా, ఏదైనా ఒక శాసన రద్దు కావడాన్ని ఎన్నికం నియోజకవర్గంలో ఏర్పడిన ఖాళీగామాత్రమే భావించాలనీ, అందువల్ల ఏదైనా శాసనసభ రద్దు అయిఉండటం రాష్ట్రపతి పదవికి ఎన్నికలు నిర్వహించేందుకు ఆటంకం కాజాలదని కూడా శ్రీ నిరేన్‌డే రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై సుప్రీమ్ కోర్టుకు లిఖిత పూర్వకంగా దాఖలు చేసిన ఒక ప్రకటనలో వాదించారు.

ఈ సందర్భంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన రాజ్యాంగ ధర్మాసనం జరిపిన వాదోపవాదాలు పుస్తకరూపంలోని అటార్నీ జనరల్‌తో పాటు ఎన్నికల ప్రధానాధికారి, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల అడ్వకేట్స్ జనరల్ కూడా తమ వాదాలను వివరిస్తూ లిఖిత పూర్వకమైన ప్రకటనలను దాఖలు చేశారు.

రాష్ట్రపతిఎన్నిక సమస్య మే 27 వ లేదీన మరోక ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనం పరిశీలనకు వచ్చినప్పుడు ఈ వాదాల పై విచారణ జరుగుతుంది. ఈ ధర్మాసనం ఇంకా ఏర్పాటు కాలేదు.

ఈ కేసులో సుప్రీమ్ కోర్టు అన్ని రాష్ట్రాల శాసనసభల సభ్యులకు, అడ్వకేట్స్‌జనరల్‌కు కటడా నోటీసులు పంపింది కాని, రెండు రాష్ట్రాల అడ్వకేట్స్ జనరల్ మినహా మరెవ్వరూ తమ వాదాలను తెల్పలేదు.

నాలుగు రాజకీయ పక్షాలు— సంస్థా కాంగ్రెసు, సోషలిస్టు పార్టీ, జనసంఘం, ముస్లిం లీగ్— మరి కొందరు

అనంతపురము మునిసిపాలిటీ— టెండరు నోటీసు

ఈ క్రింద వివరింపబడిన పనులను, ఆ దిగువ నిబంధనలు చేసిన వారివే, రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుండియు, మరియు ఫారములు నుండియు తేది 7—6—1974 న. 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు టెండరు బాక్సులో వేయబడును. ఈ టెండర్లు తదుపరి సా. 4—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్ళు ఫైనలు కాపీని వారు, సవరణ షెడ్యూల్ జరీటు చెల్లించి తేది 30—5—74 నుండి 6—6—74 వరకు మునిసిపల్ ఇంజినీరు వారి నుండి పొందవచ్చును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	కనీస డిపాజిటు సీరు ఎత్తివేస్తున్నదిమొత్తం	టెండరు షెడ్యూలుఖరీదు	పని పూర్తికి వాలువరిమితి
	రు.	రు.	రు—పై	
రైల్వే ఫీడరు రోడ్డుకు బి.టి. వర్కు	80500	2015	10—85	నూరు దినాలు

అనంతపూరు మునిసిపాలిటీ
తేది 15—5—74

(సం. వి. వి. రామచంద్రరావు,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు.)

శ్రీహరికోట కామన్ ఫెసిలిటీస్

ప్రకటన నెం. R. 15 తేదీ 17 మే 1974

ఉపాధ్యాయులు కావలెను

శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద శ్రీహరికోట ప్రాజెక్టు, ఇండియన్ స్పేస్ రిసర్చ్ ఆర్గనైజేషన్‌కు చెందిన ఉద్యోగులకు హౌసింగ్ కాలనీలు యేర్పాటు చేయబడినది. ఇప్పుడు యీ హౌసింగ్ కాలనీ ప్రాంతములందు స్పేస్ సెంట్రల్ స్కూలు ప్రారంభింపబడినది. ఈ పాఠశాల కేంద్రీయ విద్యాలయ సంగాఠన్ (సెంట్రల్ స్కూల్సు ఆర్గనైజేషన్) వారిచే నడుపబడునట్టి విధానమునే నడుపబడు చున్నది. ఇందులో బోధనాభాష— ఇంగ్లీషు.

ఈ పాఠశాల ఉన్నత విద్యాస్థాయి సాధించ ప్రయత్నించుచున్నది. మరియు వివిధ రకములైన కో—కరిక్యులర్ కార్యక్రమములందు పాల్గొనుట ద్వారా బాలబాలికలు తమ తమ వ్యక్తిత్వమును అభివృద్ధి చేసికొనుటకు—యీ పాఠశాల ప్రత్యేక ప్రాధాన్యత విధించును. కాబట్టి, యీ పాఠశాలకు కావలసిన సిబ్బంది, తమ ప్రధాన బాధ్యతలందు బోధించుటయందు నేర్పు చూపుటయేగాక, బాలబాలికలకు ఆటపాటలు, డ్రమాటిక్సు మరియు యిట్టి యితర కార్యక్రమములందు ఆసక్తి పొందగలగునట్లు వారికి సహాయకరముగాను మార్గదర్శకముగాను వుండునట్లు పాటుబడవలెను.

కోరబడు అర్హతలు మరియు అనుభవము :

ఉద్యోగం నెం. 235. గ్రేడ్ : రు. 250—20—450—ఇబి—25—550 (ఇన్క్రిమెంటు చేయబడగలదు)

ట్రెయిన్డు గ్రాడ్యుయేట్ టీచర్లు : (ఎ) ఇంగ్లీషు మరియు సోషల్ స్టడీస్ (బి) మేథమెటిక్సు మరియు ఫిజిక్సు (సి) బయాలజీ మరియు కెమిస్ట్రీ, (డి) హిందీ మరియు సంస్కృతము ఆయా సబ్జక్టునందు సెకండ్‌క్లాస్ పొందిన పట్టభద్రులు (45% మార్కులు మరియు అంతకుపైన డిగ్రీ పరీక్షయందు పొందినవో ఇందుకు సమానంగా భావింపబడును) మరియు టీచింగ్‌నందు డిగ్రీ/డిప్లమా పొందియుంటూ కనీసము 2 యేండ్ల కాలము గుర్తింపబడిన ఇంగ్లీషు మీడియం పాఠశాలయందు హైస్కూలు మిడిల్ స్కూలు తరగతులకు బోధించిన అనుభవము వుండవలెను.
వయోపరిమితి : దాదాపు 35 యేండ్లు.

2వ. గ్రేడ్ : రు. 165—10—215—15—275—ఇబి—15—350 (ఇన్క్రిమెంటు చేయబడగలదు)

మ్యూజిక్ టీచరు : గుర్తింపబడిన యూనివర్శిటీనుండి సంగీతమునందు బ్యాచులర్ డిగ్రీ లేక బొంబాయి, గాంధర్వ మహావిద్యాలయ నుండి పొందిన సంగీతవిశారద, లేక లక్నో, భట్‌ఖండే సంగీత విద్యాపీఠ్ నుండి పొందిన సంగీత విశారద డిగ్రీ లేక కైరానఘర్ (యు.పి.) సంగీత ఇందిరా కళాసంగీత్ విశ్వవిద్యాలయం డిగ్రీ లేక గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూషనులందు ఇందుకు సమానమైనదిగా గుర్తింపబడిన అర్హత లేక సంగీతప్రభాకర, లేక అలందుకు సమానమైన పరీక్షద్వారా పొందిన డిగ్రీ కనీసము రెండు యేండ్ల అనుభవము కలిగివుండుటా వాద్య & గాత్ర సంగీతము మరియు నృత్యము నేర్పుగలవారికి ప్రాధాన్యత చూపబడును.
వయోపరిమితి : దాదాపు 30 యేండ్లు.

ఈ క్రింద తెలుపబడిన నిర్ణీత నమూనాలో వ్రాయబడిన దరఖాస్తులు—వాటికి ఐటీపల తీసికొన్న పోస్టల్ స్టాంపు పైజా ఫోటోగ్రాఫు మరియు తిరుగుజబులాని క్రాస్ చేయబడిన రు. 2/— విలువగల కరెంటు ఇండియన్ పోస్టల్ ఆర్డరు (ఎస్.సి/ఎస్.టిలు అయితేయిదల రు. 0.50 పైసలు మాత్రము చాలును) "ISRO—SCF" వారికి, SRIHARIKOTA RANGE POST OFFICE నందు చెల్లించబడుచుటకు పొందిన దానిని జతపర్చి,

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు—I (రిక్రూట్‌మెంటు)
శ్రీహరికోట కామన్ ఫెసిలిటీస్,
శ్రీహరికోట రేంజి పి. ఒ.: 524124,
నెల్లూరు జిల్లా. (ఎ.పి.)

వారికి తేది 3—6—1974 న లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

సమూనా దరఖాస్తు :

(1) దరఖాస్తుచేసిన ఉద్యోగముపేరు— సబ్జక్టుతోసహా, (2) పెద్ద అక్షరాలలో పేరు (3) తండ్రి భర్త పేరు (4) ప్రస్తుతపు అడ్రసు (5) జాయపు అడ్రసు, (6) పుట్టినతేది మరియు స్థలము (7) వివాహస్థితి (8) షెడ్యూల్డు కులమునకు షెడ్యూల్డు తెగలకు చెందిన వారా, (9) విద్యార్హతలు—ఉత్తీర్ణులైన సంవత్సరము (మరియు తరగతి/ఒక్కొక్క పరీక్షయందు పొందిన మార్కుల శాతము. (10) బోధనానుభవము (ఎ) ఇన్‌స్టిట్యూషన్ పేరు (గుర్తింపబడినదా) (బి) చేసిన ఉద్యోగము (సి) సర్వీసు కాలము (డి) బోధించిన తరగతులు మరియు సబ్జక్టు (ఇ) బోధనాభాష (ఎఫ్) కట్టకడపట పొందిన జీతము (11) ఇద్దరు రెఫరీ పేరు మరియు అడ్రసు, (12) అదన వివరములు —యేవైనా ఉన్న యెడల. .

జనరల్ ఇన్‌ఫర్మేషన్ :

ఎన్నుకొనబడిన అభ్యర్థులు, అవసరమైన యెడల, ఇండియాలో యెచ్చటనైనా ఉద్యోగమునందు నియమింపబడవచ్చును. ప్రత్యేకమైన అదన అర్హతలు మరియు అనుభవము గల అభ్యర్థులకు హెచ్చు జీతము స్కేలు యివ్వబడ వచ్చును. జీతమునకు తోడుగా, డియర్‌నెస్‌జీతము, డియర్‌నెస్‌బత్తెము, ఇంటీరియం రిలీఫ్ మరియు యితర ఫ్రింజ్ అదాయములు అమలునందున్న నిబంధనల ప్రకారము యివ్వబడగలవు. మరియు ఎన్నుకొనబడిన అభ్యర్థులందరు, స్పేస్ సెంట్రల్ స్కూలువారు నూరవ సే కమీషన్‌వారి జీతం స్కేలును అంగీకరించి అమలు జరుపునప్పుడు అదను గుణముగా తగినట్లు తీసికొనబడుటకు అలోచింపబడుటకు అవకాశంగలదు. దరఖాస్తుతో కూడా నర్టిఫికేట్లు / సెర్టిఫికేట్లు యొక్క అటెస్టెడ్ కాపీలు మాత్రమే జత పర్చ వలెను. ఉద్యోగమునందున్నవారలు తమ దరఖాస్తులను ఆఫరు తేదీలోగా తగిన అధికారుల ద్వారా పంపవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు రాకపోకలకు అతిదగ్గరమార్గముద్వారా రైలుచార్జీలు యివ్వబడును. ఇందుకై నిబంధనల ప్రకారము క్యాష్ రశీదును దాఖలు పర్చుకొనవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు అవసరమైనయెడల 1974 జూన్ ఆఖరువారమునందు డ్యూటీలో చేరుటకు పంపిచ్చదమైనా నుండవలెను.

గమనిక :

అలస్యముగాను మరియు అసంపూర్తిగాను దాఖలైన దరఖాస్తులు అలోచింపబడవు. ఒక్కొక్క కేటగిరికి చెందిన ఉద్యోగములకు విడివిడిగా దరఖాస్తులు మరియు పోస్టల్ ఆర్డర్లు పంపవలెను. దాఖలు చేయబడిన దరఖాస్తులను గూర్చి యేట్టి ఉత్తర ప్రత్యుత్తరములు మధ్యలో జరుపబడవు. లీప్ ఉంకోడం అంగీకరింపబడదు గాపున యెన్నుకొనబడిన అభ్యర్థులు కొత్తగా చేర్చుకొనబడిన వారుగా పరిగణించబడెదరు. అందుచేత వారు తమ ప్రస్తుతపు ఉద్యోగమునకు రాజీనామా దాఖలు చేసి తరువాతనే కొత్త ఉద్యోగమునందు చేరవలెను. ఈ సంస్థ తీర్మానించుకొన్న యెడల, యే ఉద్యోగము కూడా భర్తీ చేయకుండా అలాగే ఉంచివేయగల హక్కులను రిజర్వు చేసికొనబడియున్నది.

పై నోటీసులో కాన్వాసింగ్ చేసికొన్నా, అనర్హత కాగలదు.

ప్రభుత్వవైఖరి ఫలితంగా రైల్వే సిబ్బంది సమ్మె కొనసాగింపు అనివార్యం:

కేంద్ర ట్రేడ్ యూనియన్ నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, మే 23 : రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం ప్రకటించిన కోర్కెల ప్రాతిపదికపై సంప్రతింపులు జరపవలసి అంగీకరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తేయంటున్న రైల్వే సిబ్బంది సమ్మె పోరాటాన్ని కొనసాగించడం అవసరమని కేంద్ర ట్రేడ్‌యూనియన్‌కు నందిన ఏడుగురు నాయకులు నిన్నటికిక్కడ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

పరిస్థితి కొందరు నాయకులు సంప్రతింపుల పునరుద్ధరణకోసం కేంద్ర ప్రభుత్వంతో మంతనాలు జరిపారు.

ఈ ప్రకటనమీద క్రిందివారు సంతకాలు చేశారు: శ్రీయుతులు పి. రామమూర్తి, ఎస్. ఎమ్. బెనర్జీ, మధులిమాయే, దత్తా పంత్ తెంగాడి, మధుదండావతే, ఎస్. ఎమ్. జోషి. శ్రీ త్రిదిబ్ చౌదరి

శ్రీ మధులిమాయే కేంద్ర మంత్రులను, మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘంలోని సభ్యులను దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌ను కలుసుకుని పెక్కుసార్లు సంభాషణలు జరిపారు శ్రీ ఎస్. ఎం. జోషి ప్రభాని శ్రీయుత ఇందిరాగాంధిని కలుసుకుని చర్చించారు.

కేంద్ర ట్రేడ్ యూనియన్ల నాయకులు సంయుక్త ప్రకటన చేసిన సమయంలోనే రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం కూడా ఒక ప్రకటన జారీ చేసింది.

కొనసాగుతూన సంప్రతింపులు పునరుద్ధరణను ప్రభుత్వము అంగీకరించనందున సమ్మె కొనసాగించడం మినహా ప్రత్యామ్నాయ మార్గం లేదని తెలియజేసింది.

సమ్మె కొనసాగడంవల్ల జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఏదయినా నష్టం కలిగితే అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ మధులిమాయే నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ లాను, శ్రీ ఎస్. ఎం. జోషి కేంద్ర నాయకులను కలుసుకున్నప్పుడు అనేక సూచనలు చేశామన్నారు.

ఇంతవరకు ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించలేదని, అసలు ఏ విషయాన్ని కూడా చెప్పడం లేదని అయన తెలిపారు.

మూడు నెలల జీతాలు నిలుపుదల చేసే ఖరులు అయినా ఈ రోజే నిలుపుదల చేస్తే ప్రయోజనంలేదని శ్రీ జయాలు అన్నారు.

ప్రభుత్వము చొరవతీసుకుని సమ్మె విరమించి రావాల్సి సంప్రదింపులు పునరుద్ధరణ కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ప్రభుత్వం ఈ ప్రకటనలో తెలియజేసిన విధంగా అలాంటివేమీ లేవన్నారు,

సమ్మె అనేది ట్రేడ్ యూనియన్ జరిపే పోరాటమని ఎదురిస్తూన పడగొట్టడానికి గాని లేదా ప్రభుత్వాన్ని మార్చడానికిగాని సమ్మె ఉద్దేశింపబడలేదని, ఎప్పుడు సమ్మెలు ప్రారంభించినా గౌరవప్రదమయిన పరిష్కారం సాధనకే ట్రేడ్ యూనియన్ నాయకులు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తారని శ్రీ లిమాయే వివరించారు.

తమకు చెడు ఉద్దేశాలేమీ లేవని అయన స్పష్టం చేశారు.

రైలు డైనింగ్ కారు మేనేజరు హత్య

బొంబాయి, మే 23 : ఢిల్లీ—బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్‌లోని డైనింగ్ కారు మేనేజరును రైల్వే పోలీసు గార్డు నిన్న ఉదయం ఉపాకిలో హత్యచేశారు.

అర్జున రైళ్లలోని దత్తాపూర్—నాగ్పూర్ సెక్షనులో సంబోరోడ—పంబల్ స్టేషనుకు మధ్య ఈ హత్య జరిగిందని, రైల్వే సిబ్బంది కుటి సంబంధం లేదని రైల్వే ప్రతినిధి చెప్పారు.

ఈ హత్యకు కారణాలు ఇంకా తెలియ లేదు

దక్షిణ మధ్య రైల్వేలో మరో 12 పాసింజర్ రైళ్లు

హైదరాబాద్, మే 23 : దక్షిణ మధ్య రైల్వేలో రేపటినుంచి మరో 12 పాసింజర్ రైళ్లను పునరుద్ధరిస్తున్నారు. ఇవి: హైదరాబాద్—పూరి, భైజనాథ్, పాసింజర్లు, విజయవాడ—వాల్తేరు పాసింజర్, కాచిగూడ—బంద్రా పాసింజర్లు, సికింద్రాబాద్—హావడా జనతా ఎక్స్‌ప్రెస్.

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్య పై హక్సర్ విమర్శ

లండన్, మే 23 : భారత అణుశక్తి ప్రయోగంలో సాధించిన విజయానికి సంబంధించి లోండన్ టైమ్స్ పత్రిక ప్రచురించిన వ్యాఖ్యలు భారత అణుశక్తి సంఘం అధ్యక్షులు శ్రీ హెచ్. ఎన్. హక్సర్ ఖండించారు.

లాలూల్ అణుశక్తి పరీక్షల ఏర్పాటులో స్వయంగా శ్రీ హక్సర్ పాల్గొనడమేగాక, ఈ అణుశక్తి ప్రయోగానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం పూర్తిగా భారతదేశపు అన్నారు.

భారత్ స్వాతంత్ర్యం పొందిన తరువాత ఎవరో ఒకరు మీరాలుపడాల్సి ఉన్నదనే అభిప్రాయం ఉన్నదనీ తరువాత మీరాలుపడుతోందని, 1971లో బంగ్లాదేశ్ సంక్షోభంలో కూడా భారతీయ రాజకీయం అస్థిర—నిర్మాణం లోపాలులో నిర్వహించబడినట్టు అభిప్రాయం వ్యక్తం చేయబడిందని, ఇదేం జరగలేదని అన్నారు.

అణుశక్తి ప్రయోగంలో భారతీయశాస్త్రజ్ఞుల నైపుణ్యాలు మదింపుచేయ్య విధానం సరి అనుసరణగా, ఈ ప్రయోగం జరిగిందని, అంటే భారత్ ఈ అణుశక్తిని మరిలేని తయారు పంటివాటి వినియోగించబోదని శ్రీ యక్సర్ చెప్పారు.

డాక్టర్ సేఠ్నా వివరణ

బొంబాయి, మే 23 : భారత్ అణుశక్తి దేశాల క్లబ్‌లో చేరినట్టు విలేకరులు చేసిన వ్యాఖ్యను గురించి అణుశక్తిసంఘం అధ్యక్షుడు డాక్టర్ సేఠ్నా ప్రస్తావిస్తూ "ఈ క్లబ్ ఎక్కడ ఉంది ?" అని ప్రశ్నించారు.

"ఈ విషయాలన్ని చెప్పేది నీవే. నా ప్రకటన కేవలం మూడు పేరాలంతే, వీరు ఈ ప్రయోగాన్ని పెద్దవార్త చేసివేశారు" అని ఆయన అన్నారు.

ఈ ప్రయోగం మన అహంభావాన్ని ప్రదర్శించుకోటానికి ఉద్దేశించినది కాదని, జన ప్రదర్శన మనకు ఇష్టంలేదని, దీనివల్ల గ్యాస్‌కాని, ముడిసరుకుగాని ఉత్పత్తి చేయడం వీలవుతుందేమో పరిశీలించడం మన ఉద్దేశమని ఆయన వివరించారు.

—:o:—

84 మంది రైల్వే పనివారికి జైలుశిక్ష

హుబ్లి, మే 23 : రక్షణ నిబంధనల క్రింద ధార్వాల్ జూడిషియల్ మేజిస్ట్రేట్ 84 మంది రైల్వే పనివారికి ఒక్కొక్కరికి ఒక్కొక్క నెల జైలుశిక్ష విధించారు.

కర్ణాటకలో మరి 10 మంది అరెస్టు

బెంగుళూరు, మే 23 : కర్ణాటకలో మరి పదిమంది రైల్వేవివారిని అరెస్టుచేశారు. రక్షణ నిబంధనలకింద అరెస్టు అయినవారు మొత్తం 650.

సమ్మె పరిష్కారానికి డాంగే సూచనలు

న్యూఢిల్లీ, మే 23 : వేతనాల కోర్కెలు పారిశ్రామికవేతన నిర్ణాయక సంఘానికి, బోనసు కోర్కెలు బోనసు పరిశీలక సంఘానికి నివేదించడంద్వారా రైల్వే సిబ్బంది సమ్మెను పరిష్కరించాలని ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే ప్రభుత్వానికి ప్రతిపాదించారు.

ఎ. ఐ. టి. యు. సి. తరపున ప్రధాన మంత్రికి, కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సభ్యులకు వ్రాసిన బహిరంగ లేఖలో ఆయన పై విధంగా ప్రతిపాదించారు.

ఇప్పటివరకు అంగీకరించిన ఆరుకోర్కెలతో సహా మిగతావాటిని కూడా తాను సూచించిన విధంగా ఆమోదించడం ద్వారా కొత్త బప్పందం మీద సంతకాలు జరగాలన్నారు.

ఈ పద్ధతిలో పరిష్కారం కనుగొనడానికి అరెస్టు అయిన వారందరిని విడుదల చేయాలని, శిక్షలుపడినవారిని, బర్తరఫ్‌చేసిన వారిని తిరిగి ఉద్యోగాలలోకి చేర్చుకొనాలని, జాతీయ సమన్వయ సంఘం సభ్యులంతా కలసి సమావేశం కావడానికి ఏలు కలిగించాలని డాంగే ప్రకటించారు.

జయంతి ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

మద్రాసు, మే 23 : వారానికి రెండు సార్లు ప్రయాణం చేసే జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ బండిని రేపటి నుంచి పునరుద్ధరిస్తున్నట్లు దక్షిణ రైల్వే నిన్న ఇక్కడ ప్రకటించింది.

దొంగసారాకోసం ఆల్కహాల్ సరఫరా: పలువురి అరెస్టులు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మే 23 : దొంగసారా ఉత్పత్తికోసం ఎక్సయిజు కాంట్రాక్టర్లకు ఆల్కహాలు లేదా మిల్లీ బట్టీపట్టిన స్పిరిట్‌ను సరఫరా చేస్తున్న రసాయనిక కర్మాగారాలను నగర పోలీసులు ఎక్సయిజుపోలీసులు ఉమ్మడిగా జరిపిన దాడులలో కనుక్కొన్నారు. గంటూరు జిల్లాలో 30 మంది మృతికి ఈ దొంగసారా కారణభూతమయింది.

వేరుశనగలను త్వరితగతిని పట్టివేయడానికి సమగ్రమయిన దర్యాప్తు జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ యిచ్చి ఉన్నారు.

ప్రాణాలు తీసే పానీయాన్ని ఇంకేమాత్రం సరఫరా జరగకుండా నిరోధించాలని ఎక్సయిజు కమిషనర్ శ్రీ అనిల్ దే ఆదేశాలు యిచ్చారు. ఆల్కహాలు, డీనేచర్డ్ స్పిరిట్‌కు టాక్సు కలిగి వున్న రసాయనిక,ఔషధోత్పత్తి కర్మాగారాలపై ఎక్సయిజు, నగరపోలీసు దళాలు నిర్విరామంగా దాడులు జరిపాయి. ఈ కర్మాగారాలవారు ఔషధాలను సౌందర్యపోషక సాధనాలను ఉత్పత్తి చేయవలసి వున్నది. కాని తమకు లభించిన ఆల్కహాలు మొదలయిన వాటిని దొంగసారా తయారీకోసం ఎక్సయిజు కాంట్రాక్టర్లకు ఇతరులకు తరచు విక్రయించడం జరుగుతోందని చెప్పబడుతోంది.

పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ విజయ రామారావు ఎక్సయిజు డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. ఆర్. ఆర్ రాజ్, ప్రత్యేక దళం ప్రత్యేకాధికారి శ్రీ రమణా రెడ్డి ఎక్సయిజు సూపరింటెండెంట్ శ్రీ సుబాబూబ్ ఉర్ రెహమాన్‌ల ప్రత్యక్ష పర్యవేక్షణలో హైదరాబాద్ సికిందరాబాద్‌లో వివిధ కర్మాగారాలపై దాడులు జరిగాయి. అరెస్టులు జరిగిన ప్రదేశాలను డి. ఐ. జి. శ్రీ రంగయ్య నాయుడు సందర్శించారు.

ముషీరాబాద్‌లోని మెట్రో కాస్మెటిక్స్ యజమాని దావూద్‌భాయిని ఆయన సిబ్బందిని ఎల్లారెడ్డిగూడెంలోనివద్మబాకెమికల్స్‌కుచెందిన సూర్యనారాయణరెడ్డిని ఉస్మాన్‌సాహేబ్‌లోని స్పిరిట్ వర్తకుడు లింగయను పోలీసులు అరెస్టు చేసి వారి కర్మాగారాలకు తాళాలు వేశారు.

ఎక్సయిజు ఇన్స్పెక్టర్ శ్రీ ఫతే ఆలీ, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఫుదాల్‌నవాజ్‌ఖాన్‌లు కూడా దాడులలో సహకరించారు.

ఆహారధాన్యాలు, చక్కెర లైసెన్సులు

వెల్లూరు, మే 23 : రాష్ట్రంలో ఆహార ధాన్యాలు, చక్కెర, గోరుపంలు, కిరోసిన్ అమ్మకాలకు వ్యాపారస్తులు చేరువేరుగా లైసెన్సులు పొందవలసి ఉంది. కొత్త లైసెన్సుల మంజూరుకు పాతవాటి పునరుద్ధరణకు వచ్చే దరఖాస్తులను రెండువారాలలో పరిష్కరించాలని, ఆలస్యం జరిగితే అందుకు బాధ్యులైనవారిని శిక్షించాలనీ కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

పోస్టాఫీసుల్లో మరికొన్ని సౌకర్యాల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మే 23 : దేశంలోని అన్ని పోస్టాఫీసులలోను సేవింగ్స్ బ్యాంకు నిర్వహణను, ఇన్సూర్, వి. పి. ఉత్తరాలను వెంటనే పునరుద్ధరించాలని తంతి తపాలా బోర్డు నిశ్చయించింది. ఇన్సూర్డ్, వి.పి. పార్సిల్స్‌ను కూడా పునరుద్ధరిస్తారు.

కైకలూరుసమితిలో ఎరువుల కుంభకోణంపై దర్యాప్తు

—ముగ్గురు గ్రామాభివృద్ధి అధికార్ల పరారీ

స్వకీయ విలేఖరి

గుడివాడ, మే 23 : కైకలూరు పంచాయతి సమితిలో ఎరువుల సంబంధిలో జరిగిన అవకతవకలు గురించి ప్రజాసంఘ నాయకులు ఫిర్యాదులపై గుడివాడ ఆర్. డి. ఒ. శ్రీ పి. అబ్బన్న వివరణ జరుపడం మొదలుపెట్టగా కొండంగి, పోకుమరు, కలిదిండి గ్రామాలకు చెందిన విలేజ్ సెలర్ వర్కర్లు రికార్డులతో పరారీ అయ్యారని, దానిపై ఈ ముగ్గురినీ కైకలూరు బి. డి. ఒ. శ్రీ చంద్రరావు సస్పెండ్ చేశారని తెలుస్తోంది.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ ఎరువుల కుంభకోణంపై దర్యాప్తు జరపవలసినదిగా గుడివాడ ఆర్.డి.ఒను ఆదేశించారు.

భూస్వాములపై దర్యాప్తు

కైకలూరు సమితి పరిధిలో స్వాధీన పద్రవాదం గ్రామంలో దాదాపు 120 మంది పేదవారికి ఇచ్చిన 130 ఎకరాల భూమిని కొందరు భూస్వాములు ఆక్రమిస్తున్నారని ఆ తాలూకా ప్రజలు ఫిర్యాదుచేయగా, అధికారులు విచారణ జరుపుతున్నారు.

బీహారు నాయకత్వం మార్పుకై విజ్ఞప్తి

పాట్నా, మే 23 : బీహారులో 35 మంది కాంగ్రెసు శాసన సభ్యులు మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని, అప్రతిష్ఠపాలైన మంత్రులను తొలగించాలని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షునికి, దేశీయాంగ మంత్రికి నిన్న టెలిగ్రాములు పంపారు,

—:o:—

సిడుగుపాటుకు నలుగురి మృతి

అహ్మదాబాద్, మే 23:అహ్మదాబాద్‌నగర జిల్లా అకోరాతాలూకా బ్రహ్మాపురగ్రామంలో సిడుగుపాటువల్ల నలుగురు గ్రామస్తులు మరణించారు. ఒక గిత్తకూడా మరణించింది.

ప్రమాదం జరిగినప్పుడు గ్రామస్తులు చెట్టుక్రింద ఉన్నారు.

రైల్వేలలో 50 వేలమంది అరెస్టు: 20 వేలమంది బర్తరఫ్

న్యూఢిల్లీ, మే 23 : రైల్వే సమ్మె సందర్భంగా ఇంతవరకు 50 వేల మంది రైల్వే ఉద్యోగులను అరెస్టు చేశారని, మరియు 20 వేలమందిని బర్తరఫ్ చేశారని జాతీయ సమన్వయ సంఘం కార్యాచరణ కమిటీ నిన్న ఒక ప్రకటనలో తెలియజేసింది.

సమ్మెను కొనసాగిస్తామని స్థానిక, ప్రాంతీయ సమన్వయ సంఘాలు తమ కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటించినవి.

చేయంతటా గల రైల్వే కాలనీలకు పునర్నిర్మాణాలు వెళ్లి పోలీసులు, అధికారులు జరుపుతున్న అత్యాచారాల బారి నుండి రైల్వే కార్మికులను, వారి భార్యాబిడ్డలను కాపాడవలసిందిగా జాతీయ సమన్వయ సంఘం విజ్ఞప్తి చేసింది.

పార్లమెంటు సభ్యుని ఇంట్లో దొంగతనం

న్యూఢిల్లీ, మే 23 : పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్ ఇంట్లో దొంగతనం జరిగినట్లు నిన్న ఉదయం దుమగొనబడింది. శ్రీ స్వామినాథన్ ఈనెల 12 నుండి మధురైలో ఉన్నారు. ఇంటిలో 12 నౌకరు ఉన్నారు. నిన్న ఉదయం ఎనిమిదింటికి దొంగతనం జరిగినట్లు కనుకొన్నారు. శ్రీ స్వామినాథన్ తిరిగి వచ్చిన తర్వాతగాని ఎంత ఆస్తి పోయింది మదింపు చేయడం సాధ్యంకాదని పోలీసులు చెప్పారు. శ్రీ స్వామినాథన్ కార్యదర్శియగు ఈనెల16నుండివారితోఉన్నారు.

39 మంది నామినేషన్ల దాఖలు

హైదరాబాద్, మే 23 : రాష్ట్ర శాసన సంఘానికి ఏడు నియోజకవర్గాలనుండి 9 స్థానాలకు జరిగే త్రైవార్షిక ఎన్నికలకు మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు. ఎన్నిక జూన్ 15 వ జరుగుతుంది.

కాపలెను

గ్రేడ్ I సంస్కృత పండితులుగా పని చేయుటకు ఈ క్రింద పేర్కొనబడిన విద్యార్హతలుగల ఉపాధ్యాయుల నుండి 8—6—74 తేదీలోగా జరభాష్ట్ర పారములు కోరబడుచున్నవి. విద్యార్హతలు : సాహిత్య విద్యాప్రవీణ లేక వ్యాకరణ విద్యా ప్రవీణ, సిద్ధాంతం స్కూలు, సర్టిఫికేట్ స్కూలు. జరభాష్ట్ర పారం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పాఠశాలలు హైదరాబాద్, విజయవాడ, వారికి సమర్పించవలెను. ఇట్లు, కరస్పాండెంట్, మేనేజింగ్ కమిటీ సంస్కృతోపాధ్యాయ పాఠశాల, పాలకొల్లు.

ప్రకటన

నా స్వస్థలమైనందు పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు తాలూకా, పి. (పి. పెద్దాపురం) గ్రామము నుండి నా కుటుంబం తరలి వచ్చి సుమారు 40 సంవత్సరాలు అయినదనీ, ఇటీవల నా స్వస్థలపు ఆస్తిని లక్ష రూపాయల వరకు నష్టపెట్టినందున నా నమస్త కుటుంబంకు భంగం కలుగు వ్యాపక లావాదేవీలు ఆస్తులు బట్టు లంచిచ్చిన పుడుబుకున్నవి నేను అంగీకరించను. ఇట్లు,

రాజయోగి సంగీత నారాయణ,
దేవరకొట్టి వెంకట్రావుగారి పెదుడు కమారుడు
ఇదు పరియు ఇల్లలపు అల్లుడును.
గాంధిపాలెం, బమ్మూరు.

విశాఖపట్నంపోర్ట్ ట్రస్ట్

వాటర్ హార్బర్ ప్రాజెక్టు

టెండరునోటీసు నెం.CE(P)/17/73

"కోల్డ్ క్యాట్స్ హౌస్ నుండి కోస్టల్ బ్యాటరీ ఏరియా వరకు గల బీచి రోడ్‌కు పునరుద్ధరణలు" చేసే పనికి అనుభవం గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు 14—6—1974 సా.3 గంటలవరకు కోరబడుచున్నవి. (అంచనా విలువ రు. 4.14 లక్షలు) టెండర్లు అదే రోజు సా. 3.05 గంటలకు తెరువబడును. టెండరు ఫారమెంట్లను ఆఫీసు పనివేళలలో 12—6—1974 తేదీ వరకు సూపరింటెండింగ్ ఇంజినీరు వారి కార్యాలయంలో పొందవచ్చును. టెండరు షెడ్యూలు మరియు నిబంధనలు రెండు రూపాయలు మునిసిపల్ ట్రెజరీలోగాని మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును.

వి. వి. రామచంద్రరావు, బి. ఎ.
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు,
అనంతపురము.

కర్నూలు మునిసిపాలిటీ

ప్రకటన

లుండుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడ మేమనగా కర్నూలు కింగ్స్ మార్కెట్టుముందర షెడు నెంబర్లు 52/150J&52/150I అక్రమించుటకు 31—5—1974 న తేదీన ఉదయము 11 గంటలకు కర్నూలు మునిసిపల్ ఆఫీసులో కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారినే లేక వారి అనుమతి పొందిన వారినేగాని తిరగ వేలము చేయబడును. వేలము 1—4—74 నుండి 5 సంవత్సరముల కాలమునకు వేయబడును.

వేలములో పాల్గొనదలచినవారు 300.00 ధరావత్తు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి మిగతా నిబంధనలకు వేలపు కండిషనులు ఆఫీసు పనిచేయు సమయమునందు పొంద వచ్చును.

బి. రామారావు,
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు.

అనంతపురము మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1974—75 సం. కావలసిన స్టేషనరీ సామానులు కొనుటకుపీలువేసిన టెండరులు యీక్రింద సంతకము చేసిన ఆఫీసరుగారినే గాని వారిచే అనుమతి పొందిన ఆఫీసరుగారినే గాని 12

రేపే విడుదల!
విజయవాడ : శ్రీకనకదుర్గ A/c
వైజాగ్ : గైటీ థియేటర్ A/c
గుంటూరు : రంగమహల్

(దోరసూ ఫేమ్) రాధా సలూజా,
(జురూరత్ ఫేమ్) విజయ అనోరా
తిరుణాళ్ళరాన, యోగితాబాలి, ఇ.జి.జోసెఫ్
మెహమూద్, ప్రాణ్ నటించిన గొప్ప చిత్రం!
పూర్ణ చిత్ర ఇందు క్రియేషన్స్ సమర్పణం
ఏక్ ముట్ఠీ ఆస్మాన్
సంగీతం: మదన్ మోహన్ బాస్మతీ కలర్
రచన, నిర్మాణం, దర్శకత్వం: వేదేంద్ర సుజాత
EASTMAN COLOR
శ్రీ వెంకట రమణ రిలీజ్.

లఘు పరిశ్రమా విభాగాల
లెక్కల సేకరణ
ముమ్మరంగా సాగుతోంది

లెక్కలు సేకరించే వారికి సరయిన సమాచారం సంపూర్తిగా ఇవ్వండి అది మంచి పథకరచనకు తోడ్పడుతుంది. మీకు శ్రేయోదాయకము.

డెవలప్‌మెంట్ కమీషనర్,
లఘు పరిశ్రమలు,
భారత ప్రభుత్వము

davp. 74/45

వెనుకబడిన రాష్ట్రాల్లో గ్రామీణ విద్యుదీకరణకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే 23: వెనుకబడిన రాష్ట్రాలలోని గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు ఐదవ ప్రణాళికలో ప్రాధాన్యం లభిస్తుందని కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు ఇక్కడ ప్రకటించారు.

ఐదవ ప్రణాళిక అంతానికి దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ కనీస స్థాయిలో గ్రామీణ విద్యుదీకరణ జరగడం అత్యంతావశ్యకమని శ్రీ పంత్ గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఏర్పాటుచేసిన ఒక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు. సమావేశం మూడురోజులపాటు కొనసాగుతుంది.

గ్రామీణ విద్యుదీకరణసంస్థ అధ్యక్షుడు, రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డుల అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ప్రారంభోత్సవ సభలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్, గ్రామీణ విద్యుదీకరణసంస్థ అధ్యక్షుడు శ్రీ టి. వెంకటప్పయ్యకూడా ప్రసంగించారు.

విడుదలైన నాటినుండి నేటివరకు అన్నిఆటలు HOUSE FULL కలెక్షన్లతో
3 వ వారం
విజయవాడ: మేనక A/c
వైజాగ్: మనోరమ DE-LUXE
గుంటూరు: నాజ్ అప్సర A/c
రాజమండ్రి: అప్సర
అడర్శ్ ఆర్ట్స్ గుప్త్ జ్ఞాన్ కలర్-హిందీ
First Film on Sex Education
ADARSH ARTS' GUPT GYAN IN COLOR
A
దర్శక-నిర్మాత: ఆదర్శ్ పూర్ణ ఫిల్మ్స్ లిమిటెడ్

50 వ రోజు

ఆబాలగోపాలాన్ని ఆనందపరవశులను చేస్తూ-ఆడపడుచుల ఆదరణ నందుకుంటూ-అనుదినమూ అందరి మనసులలోనూ మనుషుల్లో దేవుడు నా చెరగని ముద్రవేసుకుంటూ ఈదిగువ కేంద్రములలో దిగ్విజయ యాత్ర సాగిస్తున్న

విజయా టాకీస్	...	విజయవాడ
విజయ టాకీస్	...	గుంటూరు
రంగ మహల్	...	నెల్లూరు
జోతి థియేటర్	...	వైజాగ్
వీరభద్ర పిక్చర్ ప్యాలెస్	...	రాజమండ్రి
క్రౌన్ టాకీస్	...	కాకినాడ
వీనస్ పిక్చర్ ప్యాలెస్	...	తెనాలి
విశ్వశాంతి థియేటర్	...	ఏలూరు
వెంకటేశ్వర టాకీస్	...	మచిలీపట్నం
శ్రీ లక్ష్మి టాకీస్	...	భీమవరం
లక్ష్మి సరస్వతి టాకీస్	...	విజయనగరం
సీతారామ టాకీస్	...	శ్రీకాకుళం
సుదర్శన టాకీస్	...	హైద్రాబాద్
కాకతీయ పిక్చర్ ప్యాలెస్	...	వరంగల్
శాంతి థియేటర్ (డీలక్స్)	...	అనంతపూర్
నవరంగ్ టాకీస్	...	కర్నూలు
శ్రీ బాలాజీ పిక్చర్ ప్యాలెస్	...	కడప
ప్రతాప్ పిక్చర్ ప్యాలెస్	...	నంద్యాల
శ్రీ బాలాజీ పిక్చర్ ప్యాలెస్	...	ప్రొద్దుటూరు
వెంకటేశ్వర టాకీస్	...	తిరుపతి

నటరత్న, పద్మశ్రీ
నందమూరి తారక రామారావు
సమర్పించిన
శ్రీ భాస్కర చిత్ర
మనుషుల్లో దేవుడు

నిర్మాత: ఎ.పుండరీకాక్షయ్య
దర్శకత్వం: బి.వి.ప్రసాద్
ఆంధ్ర, నైజాం, నెల్లూరు, చిత్తూరు జిల్లా, మైసూరు
అన్నపూర్ణా పిక్చర్స్-శ్రీ బలరాం పిక్చర్స్-విజయనిర్మల పిక్చర్స్-నవయుగ పిక్చర్స్ సర్క్యూట్

మే 31 విడుదల
బి.నాగిరెడ్డి సమర్పించు
విజయా సురేష్ కంబైన్స్
ప్రేమనగర్
(హిందీ) ఈస్ట్‌మన్‌కలర్

PREMNAGAR
దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు
సంగీతం: ఎస్.డి.బర్మన్
నిర్మాత: డి.రామానాయుడు
విజయా రిలీజ్

స్టీల్ కుస్తీ పోటీలు
గుంటూరు బ్రహ్మానంద స్టేడియంలో శుక్రవారం మే 24 న, హైదరాబాదు లాల్‌బహదూర్ స్టేడియంలో మే 25, 26న జరిగే అంతర్జాతీయ మహిళా మల్లయుద్ధ పోటీలు తప్పక చూడండి
టిక్కెట్లు 20/-,10/-.5/-,3/-

ప్రత్యేక ఆకర్షణ: భారత, రష్యా మహిళా చాంపియన్‌ల మధ్య చాలెంజి పోటీ ఉత్తర భారతదేశము నుండి పాల్గొనే ముసుగు వీరుని గుర్తించగలరా?

దొరుకుచోట్లు: గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం. హైదరాబాదు లాల్‌బహదూర్ స్టేడియం.

ప్రకటన సహకారం: ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌వారి సహకారంతో

సంస్మరణ

కోటేరు సుహృదర్
"జగదేవ్" నౌకలో ఇంజనీరుగా పని చేస్తూ, గత యేడాది నరిగ్గా ఈరోజున (24—5—1973) ఫసిఫిక్ మహాసముద్ర మధ్యన మాయమైనారు. 24 వసంతాల వచ్చిన నీ జీవితాన్ని ఎవడో రక్తపిపాసి బలవంతంగా మానుండి దూరంచేశాడు. ఈ అనంత విశ్వంలో యెక్కడున్నా యేకైక పుత్రుడవైన నీ కోసం కన్నీరుగార్చే నీ తండ్రి, నీ తల్లి,
కోటేరు వెంకటరామిరెడ్డి
విశాఖపట్నం కోటేరు లక్ష్మి

సక్రమంగా వాడితే వున్నంత ఎరువులతోనే అధికదిగుబడులు సాధ్యం!

నిన్నుగా చెందకండి!

ఎరువులు తక్కువగా వాడినంత మాత్రాన ఎక్కువ దిగుబడులు సాధ్యంకావని నిరాశ చెందకండి. ప్రాంతానికి తగ్గ రకాలు ఎన్నుకొని, తగిన సాగుపద్ధతులు అవలంబించి సక్రమమైన పంట మార్పిడితో, ఎరువులు కాస్త కొరవైనా ఎక్కువ దిగుబడులు పొందగలరనడంలో అతిశయోక్తిలేదు.

ప్రపంచమంతటా సంభవించిన ముడిపదార్థాల కొరతవల్ల రోజు రోజుకు అన్నింటితో సహా ఎరువుల ధరలు కూడా పెరుగుతూన్న ఈకాలంలో సమర్థవంతమైన ఎరువుల వాడకం మాత్రమే వ్యవసాయాన్ని లాభదాయకంగా చేయగలదు.

ఇది ఎలా సాధ్యం?

ఉన్న ఎరువులను సక్రమంగా వాడకపోతే వాటి ఫలితం 100కి 30 పాళ్లే. అవే ఎరువులను సమర్థవంతంగా వాడినపుడు వాటి ఫలితాన్ని 100కి 100 పాళ్ల వరకూ పెంచవచ్చు!

ఎట్లనగా,

1 సాగుచేసే పొలానికి అవసరమైన పోషక పదార్థాలను మాత్రం పైరును బట్టి నిర్ణయించండి. ఇందుకు భూసార పరీక్ష చేయించండి.

2 సేంద్రియపుటెరువులను వీలైనంత ఎక్కువగా వాడండి: వీటివల్ల రసాయనికి ఎరువుల ఫలితం పెరగడమే కాక నేలయొక్క భౌతిక లక్షణాలు కూడా బాగుపడతాయి.

3 అవసరాన్నిబట్టి సూక్ష్మ పోషక పదార్థాలను కూడా వాడండి.

4 సాగుకు అనువైన భూముల్లోనే ఎరువులను వాడండి: చౌడు భూముల్లో "జిప్సమ్" వాడి అధిక దిగుబడి పొందండి.

5 సాగు నీటిని సక్రమంగా వాడండి. చేలలో నీరు నిలచివున్నప్పుడు ఎరువులు వేయకండి.

6 పప్పు దినుసుల పైరు భూమిలోని నత్రజనిని ఎక్కువచేస్తాయి. మధ్య మధ్య ఈ పైర్లను పండిస్తే, ముందు పంటలకు నత్రజని మోతాదు తగ్గించవచ్చు.

7 వేసిన ఎరువులకు పైరుతో పోటీకి వచ్చే కలుపు మొక్కలను నిర్మూలించండి.

8 రసాయన ఎరువులతో మంచి ఫలితాన్ని యివ్వగల అధిక దిగుబడి రకాలను మాత్రమే ఎన్నుకోండి. ఈ రకాలు దేశవాళీ రకాలకన్నా వున్నంత ఎరువుతోనే ఎక్కువ దిగుబడిని యివ్వగలవు.

మన రాష్ట్రంలో సాగుబడి అయ్యే పంటలలో వరి ముఖ్యమైనది. వేసిన ఎరువులను వృథాకాకుండా సమర్థవంతంగా వినియోగించుకోగల అధిక దిగుబడి వరి రకాలను మాత్రమే సాగుచేయండి.

ఉన్న ఎరువును ఒకేమారు వాడకుండా దఫాలవారీగా వాడి మంచి ఫలితాన్ని పొందండి.

భాస్వరపుటెరువును కూడా దమ్ములో ఒక మారు, మూడు నాలుగు వారములలోపున మరొకమారు వాడడం మంచిది. దమ్ములో వాడలేని పరిస్థితుల్లో పైరు నాటిన మూడు నాలుగు వారములలో వేయండి.

నత్రజని ఎరువును తక్కువ మోతాదుల్లో ఎక్కువ దఫాలలో విరజల్లు దశ వరకు అవసరాన్ని బట్టి వాడండి.

ప్రతిసారి ఎరువు వేసేముందు నీళ్లు తీసి, ఎరువు వేసి, 24—36 గంటల తర్వాత నీళ్లు పెట్టడంవల్ల ఎరువు వృథాకాదు.

పూర్తివివరాలకు మీ దగ్గరలోనున్న వ్యవసాయ విస్తరణాధికారిని కలుసుకోండి.

కోరమాండల్ వారి వ్యవసాయ నిపుణులు మీకు తగిన సలహాయిచ్చి తోడ్పడేటందుకు సిద్ధంగా వుంటారు

ఉచిత సలహాలకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126 సికింద్రాబాద్ రోడ్, సికింద్రాబాద్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.